


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
శుక్రవారం | 6 సెప్టెంబర్ 2024 | విజయవాడ
సంపుటి 17 | సంచిక 277
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi




అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - వర్ష ఋతువు, భాద్రపద మాసం శుద్ధ తదియ ఉ.11.54, హస్త ఉ. 7.54, వర్జ్యం సా.4.45 నుంచి 6.31 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.13 నుంచి 9.05 వరకు, తిరిగి మ.12.32 నుంచి 1.24 వరకు

## ముంపు ప్రాంతాల్లో
# ముఖ్యమంత్రి

● గండ్లుపడిన ప్రాంతాలను పరిశీలించిన సీఎం



సీఎం చంద్రబాబు బుడమేరు వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. ఉదయం కలెక్టరేట్ లో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు సిఎంను కలిసి ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు ఇచ్చారు. వారి నుంచి విరాళాలు తీసుకున్న అనంతరం సిఎం ఎనికేపాడు వెళ్లారు. అక్కడ నుంచి పొలాల మీదుగా ప్రయాణించి రైవస్ కాలువ, ఏలూరు కాలువ దాటి వెళ్లి బుడమేరు ముంపు ప్రాంతాన్ని పరిశీలించారు. ఏలూరు కాలువపై పంటుపై ప్రయాణించి అవతలి గట్టుకు చేరుకుని ముంపు ప్రభావంపై పరిశీలన జరిపారు. బుడమేరుకు పడిన గండ్లను పూడ్చే పనులపై సమీక్ష చేశారు. అనంతరం కేసరపల్లి వంతెన వద్ద బుడమేరు ప్రవాహాన్ని పరిశీలించారు. బుడమేరు డ్రైన్లో వరద ప్రవాహం వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు.



2 లో

## భారత్ లోనూ
# 'సింగపూర్'లు సృష్టిస్తాం



6 లో

● అభివృద్ధి చెందుతున్న దేశాలకు సింగపూర్ ఓ మోడల్ ● సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో మోడీ చర్చలు ● కేవలం భాగస్వామ్య దేశం కాదు.. ● లక్ష్యాల సాధనకు సహకరించుకోవడం ఆనందంగా ఉంది: మోడీ

అభివృద్ధి చెందుతున్న దేశాలకు సింగపూర్ ఓ నమూనా అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. భారత్ కూడా స్వయంగా అనేక 'సింగపూర్'లను సృష్టించాలనుకుంటోందన్నారు. సింగపూర్ పర్యటనలో భాగంగా ఆ దేశ ప్రధాని లారెన్స్ వాంగ్తో చర్చలు జరిపారు. ఇది కేవలం ఇది భాగస్వామ్య దేశం కాదని.. అభివృద్ధి చెందుతోన్న దేశాలకు సింగపూర్ ఓ స్ఫూర్తి అని అభివర్ణించారు.



5 లో

## మరోసారి
# నష్టాల్లో సూచీలు

● సెన్సెక్స్ 151 పాయింట్లు, ● నిఫ్టీ 53 పాయింట్లు చొప్పున నష్టం



6 లో

# పోలీసులే కొంతమంది అవినీతికి పాల్పడుతున్నారు

● కొంతమంది పోలీసులు నేరాల్లో భాగమయ్యారు ● మరికొంత మంది రాజకీయాలు చేస్తున్నారు ● పోలీసు వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారు ● బెంగాల్ గవర్నర్ ఆనందబోస్ ఆరోపణ

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# నిత్యావసర వస్తువుల పంపిణీ



7 లో

● మంత్రులు నారాయణ, సవిత వెల్లడి ● 54 డివిజన్‌లో పారిశుద్ధ్య పనులు పర్యవేక్షించిన మంత్రులు ● వించిపేట ఉర్దూ పాఠశాలను శుభ్రం చేసిన నారాయణ, సవిత

వరద బాధితులకు శుక్రవారం నుంచి నిత్యావసర వస్తువులు పంపిణీ చేయనున్నట్లు మంత్రులు నారాయణ, సవిత వెల్లడించారు. గురువారం 54 డివిజన్ గాంధీ బొమ్మ సెంటర్, వించి పేట, ఈఫెన్ వారి స్ట్రీట్ లో పర్యటించారు. ముందుగా వించిపేటలో ఉన్న ఉర్దూ ప్రాథమిక పాఠశాలను అక్కడి వైద్య శిబిరాన్ని మంత్రులు సందర్శించారు. అనంతరం గాంధీ బొమ్మ సెంటర్, ఈఫెన్ వారి స్ట్రీట్‌లో చేపట్టి పారిశుద్ధ్యం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రులు నారాయణ, సవిత మాట్లాడారు. విజయవాడలో 200 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా కృష్ణానది వరదలచొచ్చాయని మంత్రి నారాయణ తెలిపారు.

## అగ్నివీర్ సైనికులకు
# కేంద్రం శుభవార్త

● అగ్నిపథ్‌లో మార్పుల దిశగా కేంద్రం యోచన ● 2022 జూన్‌లో అగ్నిపథ్ పథకాన్నిప్రారంభించిన కేంద్రం ● మార్పులపై కసరత్తు ● కొత్త ప్రతిపాదనలు కేంద్రానికి పంపిన సైన్యం

కొన్ని నెలల క్రితం జరిగిన సార్వత్రిక ఎన్నికల వేళ ఉత్తర్వాదిన చర్చకు వచ్చిన ప్రధానాంశాల్లో అగ్నిపథ్ స్కీమ్ ఒకటి. త్రివిధ దళాల్లో నియామకాలకు సంబంధించి మోదీ సర్కారు తీసుకొచ్చిన ఈ స్కీమ్పై అప్పట్లో పెద్దఎత్తున...



6 లో

# అంతా ఇంతే!




అదేదో సినిమాలో బాలయ్యను గుర్తు తెచ్చారు

## వరద బాధిత కుటుంబాలకు
# నిత్యావసర వస్తువుల పంపిణీ

● సుమారు 2లక్షల మంది లబ్ధిదారులకు పంపిణీ ● ఇపోస్ మిషన్‌లో నమోదు చేసి పంపిణీ చేస్తాం ● ముంపు బాధితులు అందరికీ నిత్యావసర వస్తువులు అందిస్తాం ● రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

2 లో



## చిల్లర రాజకీయాలు చేయొద్దు



7 లో

● మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

చిల్లర రాజకీయాలు చేయడం, శవరాజకీయాలు చేయడంలో దేశంలోనే ముందుంటావంటూ ఏపీ వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జగన్ ని ఉద్దేశిస్తూ ట్వీట్ చేశారు.

## ఖైరతాబాద్ గణేశునికి
## 75 అడుగుల
# కండువా



3 లో

## బాధితురాలికి
## కార్పొరేట్ వైద్యం
# అందించాలి

● నిందితులను కఠినంగా శిక్షించాలి ● దోషులకు మద్దతు పలుకుతున్న స్థానిక డిఎస్పిని సస్పెండ్ చేయాలి ● గిరిజన ప్రాంతంలో చట్ట వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ముస్లింలను ఖాళీ చేయించాలి ● రాష్ట్ర ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాలకు స్వస్తి చెప్పాలి ● గిరిజన మహిళలపై దాడిని ఖండిస్తూ.. మానవహక్కులు, మహిళా సంఘాలు స్పందించాలి

3 లో



## సినీమా నటుల కంటే జగన్ దగ్గర అధికంగా డబ్బు ఉంది- పవన్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: సినిమా నటుల దగ్గర కంటే మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి దగ్గర 10 లక్షల కోట్ల రూపాయలు డబ్బులు ఉంటుందని, వరద బాధితులను ఆదుకోవడానికి ఆయన ఎంత నిధులు ఇచ్చారో చెప్పాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ డిమాండ్ చేశారు. సినిమా నటీనటుల దగ్గర కంటే వైసీపీ అధినేత వైఎస్ జగన్ రెడ్డి దగ్గర భారీ మొత్తంలో డబ్బులు ఉందని, మీ నాయకుడు సీఎం సహాయ నిధికి ఎన్ని కోట్లు డబ్బులు ఇచ్చారో చెప్పాలని వైసీపీ నాయకులను పవన్ కళ్యాణ్ కోరారు. గురువారం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్, ఇతర మంత్రుతులు బాధిత ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... మా ప్రభుత్వం మీద విమర్శలు మానుకొని వైసీపీ నాయకులు వరద బాధితులు ఆదుకోవాలని, అలాగే సహాయక కార్యక్రమాలలో పాల్గొంటే మంచిదన్నారు. ఆంధ్రప్రదేశ్ లో మా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసి మూడు నెలలు కాకుండానే ప్రకృతి వైపరీత్యాల వలన విజయవాడ నగరం అతలాకుతలమైందన్నారు. కృష్ణమ్మ పోటెత్తడంతో విజయవాడ నగరాన్ని, పరిసర ప్రాంతాలను వరదలు ముంచెత్తాయని, ఎన్టీఆర్ జిల్లాలో వరదల దెబ్బకి భారీ నష్టం జరిగిందని, విజయవాడ ప్రజలు తీవ్రస్థాయిలో నష్టపోయారని చెప్పారు. ప్రభుత్వం అధికారులు నష్టం అంచనా వేస్తున్నారని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు వరద ప్రభావిత ప్రాంతాల్లో జేసీబీలు, ట్రాక్టర్లలో పర్యటించి స్థానిక ప్రజల సమస్యలు తెలుసుకుని వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. ఏపీలోని 400 గ్రామాలకు నాలుగు కోట్లు రూపాయలు తన సొంత నిధులను విడుదలను చేస్తానని చెప్పానని, అయినా వైసీపీ నాయకులు తను టార్గెట్ చేయడం పట్ల మండిపడ్డారు.

# ముంపు ప్రాంతాల్లో ముఖ్యమంత్రి

● గండ్లుపడిన ప్రాంతాలను పరిశీలించిన సీఎం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: సీఎం చంద్రబాబు బుడమేరు వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. ఉదయం కలెక్టరేట్ లో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు సిఎంను కలిసి ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు ఇచ్చారు. వారి నుంచి విరాళాలు తీసుకున్న అనంతరం సిఎం ఎనికేపాడు వెళ్లారు. అక్కడ నుంచి పొలాల మీదుగా ప్రయాణించి రైవస్ కాలువ, ఏలూరు కాలువ దాటి వెళ్లి బుడమేరు మంపు ప్రాంతాన్ని పరిశీలించారు. ఏలూరు కాలువపై పంటుపై ప్రయాణించి అవతలి గట్టుకు చేరుకుని ముంపు ప్రభావంపై పరిశీలన జరిపారు. బుడమేరుకు పడిన గండ్లను పూడ్చే పనులపై సమీక్ష చేశారు. అనంతరం కేసరపల్లి వంతెన వద్ద బుడమేరు ప్రవాహాన్ని పరిశీలించారు. బుడమేరు డ్రైన్లో వరద ప్రవాహం వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. రానున్న రోజుల్లో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అక్కడి నుంచి మధురానగర్ వెళ్లిన ముఖ్యంమంత్రి ముంపు ప్రాంతాన్ని పరిశీలించారు. ఇరుకైన ప్రాంతంలోకి వెళ్లి మరీ అక్కడ పరిసరాలు పరిశీలించారు. అక్కడ నుంచి దేవినగర్, వుసువుతోట, సింగ్ నగర్ గవర్నమెంట్ ప్రెస్ పరిధిలో పర్యటించారు. ప్రమాదకర ప్రాంతాల్లో పర్యటించి అక్కడ పరిస్థితి, భవిష్యత్ లో తీసుకోవాల్సిన చర్యలపై సిఎం సమీక్షించారు. దేవీనగర్ ప్రాంతంలో ముఖ్యమంత్రి రైల్వే బ్రిడ్జిపై పర్యటనలో ఉన్న సమయంలోనే ట్రైన్ వచ్చింది. దీంతో ఆ సమయంలో సిఎం పక్కన ఉన్న ర్యాంప్ పైకి వెళ్లారు. ట్రైన్ వెళ్లిన తరువాత అక్కడ నుంచి కదలిరు. అనంతరం అక్కడ నుంచి కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు.





### సీఎం చంద్రబాబుకు తప్పిన ప్రమాదం

ముఖ్యమంత్రి చంద్రబాబుకు తృాఎటిలో పెను ప్రమాదమే తప్పింది.. విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో విరామం లేకుండా పర్యటిస్తున్న చంద్రబాబు ఎప్పటికప్పుడు.. ఆయా ప్రాంతాల్లోని బాధితులను పరామర్శిస్తూ.. అధికారులను అప్రమత్తం చేస్తున్నారు.. సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు..అయితే, గురువారం మధురానగర్ రైల్వే ట్రాక్ వద్ద సీఎం పర్యటన సందర్భంగా పెద్ద ప్రమాదమే తప్పింది.. వరద పరిస్థితిని చూసేందుకు రైల్వే ట్రాక్ దాటారు చంద్రబాబు . రైల్వే ట్రాక్ వద్ద ఉండగానే రైలు వచ్చేసింది.. ఇక, రైలును చూసి భద్రతా సిబ్బంది అప్రమత్తం కాగా.. రైల్వే ట్రాక్ అవతలి పక్కకు వెళ్లిపోయారు సీఎం . రెయిలింగ్ కు.. రైలుకు మధ్య ఉన్న చిన్నపాటి గ్యావులోనే ఉండిపోయారు ముఖ్యమంత్రి.. ఇక, రైలు వెళ్లిన అనంతరం బయటకు వచ్చారు . మరోవైపు.. రైలు వెళ్లిపోయిన అనంతరం తన పర్యటనను కొనసాగించారు.

### 28 ఇసుక నిల్వ కేంద్రాలలో అందుబాటులో ఉన్న నిల్వలు

## 14,48,302 మెట్రిక్ టన్నులు

**-రాష్ట్ర గనులు, అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో ఇసుక నిల్వలు తగ్గుముఖం పడుతున్నాయని, వర్షాకాలం ముగిసిన తురువాత ఇసుక నిల్వలకు కొరత ఉండదని వాణిజ్య పన్నుల శాఖ ఛీఫ్ కమీషనర్, గనులు, అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. వివిధ రీచ్ ల నుండి సరఫరా నిలిచిపోయిందని, వర్షాలు తగ్గుముఖం పట్టి, రవాణా పరిస్థితులు మెరుగైన తురువాత పూర్తి స్థాయిలో ఇసుక అందుబాటులోకి వస్తుందన్నారు. శుక్రవారం నాటికి 28 ఇసుక నిల్వ కేంద్రాలలో 14,48,302 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందన్నారు. గురువారం 11,218 మెట్రిక్ టన్నుల ఇసుక కోసం రాష్ట్ర వ్యాప్తంగా 948 మంది దరఖాస్తు చేసుకోగా, వారితో పాటు పెండింగ్ లో ఉన్న 82 దరఖాస్తుదారులకు 1,129 మెట్రిక్ టన్నుల ఇసుక, మొత్తంగా 1030 మంది దరఖాస్తుదారులకు 12,345 మెట్రిక్ టన్నుల ఇసుకను సరఫరా చేసామన్నారు. పలు చోట్ల రహదారులు దెబ్బతిన్న పరిస్థితిలో వినియోగదారులు తమవంతు సహకారం అందించాలని ముఖేష్ కుమార్ మీనా తెలిపారు.

## మంత్రి లోకేష్‌తో క్లిన్ ఏరియల్ సర్వే

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: బుడ్మేరు వరద ముంపు ప్రాంతాల్లో గురువారం కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్ర్యించారు.. ముందుగా ఆయ్న ఏరియల్ సర్వే ద్వారా బుడమేరు, క్యాచ్‌మెంట్ ఏరియాలను పరిశీలించారు. అక్కడ నుంచి వరద ప్రభావిత ప్రాంతాలైన జక్కంపూడి మిల్క్ ఫ్యాక్టరీ, కండ్రిక, అజిత్‌సింగ్ నగర్ లను హెలికాప్టర్ ద్వారా వీక్షించించారు.. ఆయ్నతో పాటు మంత్రి నారాలోకేష్ ఉన్నారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని కేంద్ర మంత్రికి వివరించారు. ఆ త్ర్వాత రోడ్డు మార్గంలో బ్యు దెరి దెబ్బతిన్న ప్రకాశం బ్యారేజీ గేట్లను పరిశీలించారు.. జక్కంపూడి కాలనీ మిల్క్ ఫ్యాక్టర్టీ ప్రాంతాన్ని ఎన్.డీ.ఆర్.ఎఫ్ బోట్ ల్లో వెళ్లి అక్శ బాధితుల్ను ప్రామ్రించారు.

## మాజీ ఎంపీ నందిగం సురేష్ అరెస్టు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: వైసీపీ మాజీ పార్లమెంట్ సభ్యులు నందిగం సురేష్ ని గురువారం పోలీసులు అరెస్టు చేశారు. హైదరబాద్ నుంచి ఇతర దేశాలకు పారిపోయే ప్రయత్నంలో సురేష్ ఉన్న సమయంలో పోలీసులు అతన్ని అరెస్టు చేశారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి చేసిన కొందరు దుండగుల్లో మాజీ ఎంపీ సురేష్ ఒకరు. దీంతో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంపై దాడి కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో వైసీపీ మాజీ ఎంపీ నందిగాం సురేష్‌పై కేసు నమోదైన సంగతి తెలిసిందే. కొన్నిరోజులుగా ఆయన్ను మంగళగిరి పోలీసులు వేటాడుతున్నారు. సురేష్ ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేయడంతో నందిగం సురేష్ అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు.

# మీ బాధ్యత మాది



● వరద బాధితులతో మంత్రి సవిత

● 56వ డివిజన్‌లో పర్యటన ● ఇంటింటికీ వెళ్లి మందులు, ఆహారం పంపిణీ చేసిన మంత్రి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: మీ బాధ్యత మాది అని వరద బాధితులకు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత , జౌళిశాఖామాత్యులు ఎస్.సవిత భరోసా ఇచ్చారు. గురువారం విజయవాడలోని 56వ డివిజన్ పాత రాజరాజశ్వేరిపేటలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత పాత రాజరాజశ్వేరిపేట మెయిన్ రోడ్డు, ఫస్ట్, సెకెండ్ లేన్లు, జ్యూడిషియల్ కాలనీలో ఇంటింటికీ వెళ్లి పాలు, వాటర్ బాటిళ్లు, ఆహార పొట్లాలు, మందులు పంపిణీ చేశారు. జ్వరం, జలుబు వంటి రోగాలు ప్రబలకుండా ఆయుర్వేద మందులను అందజేశారు. వీటిని ఉదయం, రాత్రి వాడాలని సూచించారు. శుక్రవారం నుంచి బియ్యం ఇతర నిత్యావసర సరకులు పంపిణీ చేస్తామని తెలిపారు. సీఎం చంద్రబాబు రేయింబవళ్లు వరద బాధితులను ఆదుకోడానికి పని చేస్తున్నారన్నారు. ఇంటింటికి వచ్చి, ఆహారం, పాలు, వాటర్ బాటిళ్లు, పాలు అందజేస్తున్నామని, ఇంకొందరికి డ్రోన్లు, హెలీకాప్టర్లతోనూ పంపిణీ చేసేలా చంద్రబాబు చర్యలు తీసుకున్నారన్నారు. అలాగే స్థానికులు తామనాథా బాగున్నామని చంద్రబాబుకు చెప్పాలని సవితాను కోరారు. ఇంటింటికీ వెళ్లిన మంత్రి సవిత సౌకర్యాలు అందుతున్నాయో లేదో తెలుసుకున్నారు.

## కృష్ణలంకలోని 21,22 వ వార్డుల్లో కొలుసు పార్ధసారధి

● వరద ప్రాంతాల్లోని ప్రజలు పరిశుభ్రతను పాటించాలని అంటు రోగాలు ప్రభల కుండా జాగ్రత్తలు తీసుకోవాలని

● అధికారులను మంత్రి ఆదేశించారు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: బాధితులకు అందుతున్న సహాయం గురించి బాధితులను అడిగి తెలుసుకున్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృాఎహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి. విజయవాడ కృాఎష్ణలంకలోని 21,22 వ వార్డుల్లో గురువారం విస్తృాఎతంగా పర్యటించారు. వరద బాధితులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని, వునరావాస కేంద్రాలు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వృాఎద్దులు, గర్భిణీ స్త్రీలకు మూడు పూటల ఆహారం ,అవసరమైన మందులు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. వైద్య శిబిరాల ద్వారా 67 రకాల మందులు ప్రజలకు అందుబాటులో ఉంచామని, ఒక డాక్టర్, 2 సూపర్వైజర్, ఆశ వర్కర్లు సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉంటున్నారన్నారు. శిబిరంలో అందుతున్న సేవల పట్ల అక్కడ ఉన్న భాధితులతో మాట్లాడి తెలుసుకున్నారు.

21వ వార్డులో జరుగుతున్న పారిశుధ్య పనులను మంత్రి స్వయంగా పర్యవేక్షించారు. పారిశుధ్య పనుల పట్ల అధికారులకు సూచనలు చేశారు. వరదలకు మరణించిన బాధిత కుటుంబాన్ని మంత్రి పార్ధసారథి పరామర్శించారు. కృాఎష్ణలంకలోని రామాదేవి నగర్ కట్ట వద్ద వరద భాదితులకు ఆహారం, మంచి నీరు, పాలు పంపిణీ చేశారు. మంత్రి వెంట చింతలపూడి మాజీ శాసన సభ్యులు గంటా మురళి తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధిత కుటుంబాలకు నిత్యావసర వస్తువుల పంపిణీ

● సుమారు 2లక్షల మంది లబ్ధిదారులకు పంపిణీ

● 179 వార్డు,3 గ్రామ సచివాలయాల పరిధిలో పంపిణి

● ఇపోస్ మిషన్‌లో నమోదు చేసి పంపిణీ చేస్తాం

● ముంపు బాధితులు అందరికీ నిత్యావసర వస్తువులు అందిస్తాం

● రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: విజయవాడలో వరద ముంపునకు గురైన బాధితులందరికీ పౌర సరఫరాలు, మార్కెటింగ్ శాఖ ద్వారా వివిధ నిత్యావసర సరుకుల పంపిణీ ప్రారంభించడం జరుగుతుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. శుక్రవారం విజయవాడ కలెక్టరేట్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో ఎన్నో వరదలను చూశామని కాని ఈసారి వరదలతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. అయితే బాధితులను ఆదుకునేందుకు చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృాఎత్వంలో అధికార యంత్రాంగం అహర్నిశలు పని చేసి సహాయ చర్యలు అందేలా చూసారని పేర్కొన్నారు.శుక్రవారం ఉదయం నుండి విజయవాడలోని 179 వార్డు, 3 గ్రామ సచివాలయాల పరిధిలో వరద బాధితులకు 25 కిలోల బియ్యం,కిలో కందిపప్పు,కిలో వంట నూనె,కిలో పంచదార, 2 కిలోల ఉల్లి పాయలు, 2 కిలోల బంగాళా దుంపలను రెండు బ్యాగులుగా చేసి పంపిణీ చేయడం జరుగుతుందని మంత్రి మనోహర్ వెల్లడించారు. ముందుగా ఎక్కువ ముంపునకు గురైన ప్రాంతాల్లో పంపిణీని చేపట్టి మిగతా ప్రభావిత ప్రాంతాల్లో పంపిణి జరుగుతుందని తెలిపారు.ఇపోస్ మిషన్లో లబ్దిదారుల వివరాలను నమోదు చేసి పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.ఒక్క రోజులోనే నిత్యావసర సరుకుల పంపిణీని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఇప్పటికే సుమారు 2 లక్షల మంది బాధితులను గుర్తించడం జరిగిందని మంత్రి మనోహర్ వెల్లడించారు.వరద ముంపునకు గురైన ప్రతి కుటుంబానికి నిత్యావసర వస్తువులు అందించడం జరుగుతుందని చెప్పారు. రేషన్ కార్డులు లేని వారికి ఆధార్ కార్డు నమోదు ద్వారా పంపిణీ చేస్తామని అన్నారు.శుక్రవారం విజయవాడలో 12 ప్రాంతాల్లో గ్యాస్ సర్వీసు కేంద్రాలు ఏర్పాటు..వరదలకు దెబ్బతిన్న బాధితులకు ఉచిత సేవలు అందించేందుకు బిపిసిఎల్,హెచ్పిసిఎల్,ఐఒసి కంపెనీల ఆధ్వర్యంలో 12 ప్రాంతాల్లో ఉచిత సర్వీస్ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చాయని మంత్రి మనోహర్ చెప్పారు.



## వరద ప్రాభావిత ప్రాంతాల్లో బాధితులకు శుక్రవారం నుంచి నిత్యావసర సరుకుల పంపిణీకి ఏర్పాట్లు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: వరద బాధితులకు ఏవిధంగా ప్రభుత్వం సహాయం అందించాలన్న దానిపై ముఖ్యంగా నిత్యావసర సరుకుల పంపిణీపై మంత్రుల బృాఎందం చర్చించింది. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృాఎద్ది శాఖ మంత్రి పి.నారాయణ,ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చం నాయుడు, గృాఎహ నిర్మాణం,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి,పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తో కూడిన మంత్రుల బృాఎందం అధికారులతో కలిసి గురువారం విజయవాడ కలెక్టరేట్లో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. బాధితులకు సాయమందించడంలో రెవిన్యూ, మున్సిపల్, గ్రామ సచివాలయ సిబ్బందిని ఉపయోగించాలని అధికారులను మంత్రుల బృాఎందం ఆదేశించింది. ఏఏ వార్డులలో ఎంతమంది భాధితులు ఉన్నారో వారి ఇళ్ల వద్దకే సహాయం అందించాలని స్పష్టం చేసింది. ఇంకా ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, రాష్ట్ర మున్సిపల్ పరిపాలనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృాఎష్ణబాబు,సియం కార్యదర్శి ప్రద్యుమ్న, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.సృాఎజన, విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని చిన్ని, శాసన సభ్యులు బోండా ఉమా మహేశ్వర రావు,తదితరులు పాల్గొన్నారు.



### సీఎం సహాయ నిధికి ఐఏఎస్ అధికారుల భార్యల సంఘం 5 లక్షల చెక్కు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్రంలో వరద బాధితుల సహాయార్థం ఐఏఎస్ అధికారుల భార్యల సంఘం () ముఖ్యమంత్రి సహాయ నిధికి 5 లక్షల రూపాయల చెక్కును విజయవాడ కలెక్టరేట్ వద్ద చంద్రబాబు నాయుడుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షురాలు సిఎస్ సతీమణి ర్మ్లే ప్రసాద్ తోపాటు పద్మ వల్లి,ప్రదా భాస్కర్ తదితరులు సియం ను కలిసి చెక్కును అందజేశారు. రాష్ట్ర ప్రజలందరి తరవున ఆ సంఘానికి చంద్రబాబు ప్రత్యేక కృాఎతజ్ఞతలు తెలియజేశారు.

### సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటంకు జగన్ నివాళి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సర్వేపల్లి రాధాకృాఎష్ణన్ చిత్రపటానికి , వైఎస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైసీపీ అధినేత పూలమాల వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు, పెనమలూరు వైఎస్ఆర్‌సీపీ సమన్వయకర్త దేవభక్తుని చక్రవర్తి పాల్గొన్నారు.

### సత్యవీడు టీడీపీ ఎమ్మెల్యే ఆదిమూలంపై లైంగిక ఆరోపణలు

● లభించిన ప్రాథమిక ఆధారాలు

● పార్టీ నుంచి సస్పెండ్ చేసిన చంద్రబాబు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఆదిమూలం పై టీడీపీ హైకమాండ్ సంచలన నిర్ణయం తీసుకుంది. లైంగిక ఆరోపణలు రావటంతో సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం నుంచి పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ పార్టీ అధినేత..ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. తనను వేధించారంటూ ఆదిమూలం పైన మహిళ ఆధారాలను బయట పెట్టారు. తిరుపతిలోని బీమాస్ హోటల్‌లో తనపై లైంగిక దాడి చేశాడని బాధితురాలు వెల్లడించింది. ఈ అంశం పైన ప్రాథమిక సమాచారం సేకరించిన తరువాత వేటు వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. పార్టీలో పని చేసే మహిళ ఎమ్మెల్యే ఆదిమూలం పైన లైంగిక వేధింపుల ఆరోపణలు చేసింది. తనకు జరిగిన వేధింపుల పైన ఇప్పటికే సీఎం చంద్రబాబుతో పాటు మంత్రి నారా లోకేష్ కు లేఖ రాశానని తెలిపింది. ఎవరికైనా చెబితే చంపేస్తానంటూ ఆదిమూలం తనపై బెదిరింపులకు దిగాడని బాధితురాలు వెల్లడించారు. తాము కూడా టీడీపీకి చెందిన వారమేనని వివరించారు. ఈ వ్యవహారం వైరల్ అయింది. దీంతో, ఎమ్మెల్యే ఆదిమూలం నుంచి పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ నిర్ణయం ప్రకటించారు.

**లైంగిక ఆరోపణలు:** పార్టీ కార్యక్రమాల్లో ఆదిమూలంతో తనకు పరిచయం ఏర్పడిందని ఆ మహిళ వెల్లడించారు. తనకు పదే పదే కాల్స్ చేస్తూ హోటల్ కు రావాలని చెప్పేవారని తెలిపారు. అక్కడ తనను బెదిరించి తనపై ఆదిమూలం లైంగిక దాడికి పాల్పడ్డాడని బాధితురాలు వెల్లడించింది. ఎవరికైనా చెబితే తనతో పాటు కుటుంబాన్ని చంపేస్తానని బెదిరించాడని తెలిపింది. అలా తనపై మూడుసార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడని వెల్లడించింది. చివరకు ఎమ్మెల్యే ఆదిమూలం నిజరూపాన్ని బట్టబయలు చేయడానికి పెన్ కెమెరా పెట్టుకున్నానని తెలిపింది.

**ఆధారాలతో సహా..** లైంగికంగా తన కోరిక తీర్చకుంటే కుటుంబం మొత్తాన్ని అంతం చేస్తానని ఎమ్మెల్యే బెదిరించాడని బాధితురాలు వెల్లడించింది. ఇకపై ఎమ్మెల్యే ఆదిమూలం టీడీపీలో ఉండటానికి అర్హుడు కాదని తెలిపింది. ఆదిమూలం గురించి అందరికీ తెలియాలనే పెన్ కెమెరాలో రికార్డు చేశానని వెల్లడించింది. తన దగ్గర సాక్ష్యాలు ఉన్నాయని ఎమ్మెల్యే 100 సార్లు కాల్ చేశాడని పేర్కొంది. రాతలు మెసేజ్‌లు చేసి వేధించేవాడని తెలిపింది. రోజుకు ఒక అమ్మాయితో ఎమ్మెల్యే ఎంజాయ్ చేసేవాడని పేర్కొంది. అందమైన అమ్మాయి కనబడితే చాలు తను తనతో ఉండాల్సిందేనని ఆదిమూలం ఎంతో మందిని టార్చర్ చేశాడని వెల్లడించింది. దీంతో, ఆదిమూలం ను పార్టీ నుంచి సస్పండ్ చేస్తూ పార్టీ నాయకత్వం నిర్ణయం తీసుకుంది.

### వైరల్ జ్వరంతో ఇబ్బందిపడుతున్న పవన్ కళ్యాణ్

**- జ్వరంతోనే వరద ప్రభావిత ప్రాంతాలలో పారిశుద్ధ్య నిర్వహణపై సమీక్ష**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: వైరల్ జ్వరంతో , తీవ్రమైన దగ్గుతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బాధపడుతున్నారు. అస్వస్థతతో ఉన్నప్పటికీ గురువారం ఉదయం ఆయన తన నివాసంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృాఎద్ధి శాఖ కమిషనరేట్ అధికారులతో సమావేశమయ్యారు. వరద పరిస్థితిపై సమీక్షించారు. వరద నీరు తగ్గుముఖం పట్టిన ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు వేగవంతం చేయాలని, సూపర్ క్లోరినేషన్ పనులు చేపట్టాలని ఆదేశించారు. అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం, దోమల బెడద తీవ్రత ఉన్నందున పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలన్నారు. స్వచ్ఛమైన తాగు నీరు సరఫరా చేయాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేసుకొంటూ నిరంతర పర్యవేక్షణ చేయాలని దిశానిర్దేశం చేశారు. అనంతరం ఏలేరు రిజర్వాయర్ కి వరద ముప్పుపై ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకున్నారు.

**ఏపీ సీఎం సహాయనిధికి ప్రముఖ అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు**

### సాత్విక్ సాయిరాజ్ 2 లక్షల రూపాయల విరాళం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయనిధికి ప్రముఖ అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు సాత్విక్ సాయిరాజ్ 2 లక్షల విరాళం ఇచ్చారు. ఈ మేరకు సాత్విక్ తరఫున ఆయన తల్లిదండ్రులు టి. రంగమణి ,ఆర్ కాశీ విశ్వనాథ్ గురువారం ఉదయం అమలావురం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ ను కలిసి చెక్కును అందజేశారు. వరద బాధితులకు తమ వంతు సహాయం అందించిన సాత్విక్, ఆయన తల్లిదండ్రులను జిల్లా కలెక్టర్ అభినందించారు.

### వరద బాధితులకు విరివిగా విరాళాలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: సీఎం చంద్రబాబు పిలుపుతో పెద్ద ఎత్తున స్పందించి విరాళాలు అందించేందుకు ముందుకొస్తున్నారు దాతలు. సీఎం సహాయ నిధికి పెద్ద ఎత్తున విరాళాలు అందిస్తున్నారు వ్యాపారులు, రైతులు, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, పెన్షనర్లు, గృాఎహిణులు తమ వంతుగా బాధితుల కోసం విరాళాలను అందించారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ లో సీఎం చంద్రబాబు నాయుడును కలిసి గురువారం విరాళాలు అందించారు. విరాళాలు అందించిన వారిలో.. ఏజీ గెజిటెడ్ ఆఫీసర్స్ జేఏసీ రూ. 8.10 కోట్లు (ఒకరోజు మూలవేతనం), ఏ.శివకుమార్ రెడ్డి రూ. 1.50 కోట్లు,ఈ. చంద్రారెడ్డి రూ. 50 లక్షలు,విశ్వభారతి ఇనిస్టిట్యూషన్స్ వైస్ వుడ్స్ రూ. 30 లక్షలు(గుడివాడ),ఎన్టీఆర్ వెటర్నరీ కాలనీస్ డెవలప్ మెంట్ అసోసియేషన్ రూ. 25 లక్షలు,బృాఎందావన్ మీటింగ్ ఏజన్సీస్ రూ. 25 లక్షలు,శంకర్ రావు రూ. 25 లక్షలు,మదన్ మోహన్ రావు రూ. 25 లక్షలు.



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో ఆసిఫాబాద్ జిల్లాకి సంబంధించిన ఆదివాసీ ఆడబిడ్డపై ఆగష్టు 31 న జరిగినట్వంటి అత్యాచారం మరియు హత్య యత్నం ను ఉద్దేశించి ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు ధర్నాలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి పిలువునిచ్చారు.దానిలో భాగంగా గురువారం గాంధీ హాస్పిటల్ లో ఉన్న బాధిత మహిళను పరామర్శించడానికి వెళ్లిన శిల్పారెడ్డి బాధిత కుటుంబంతో మాట్లాడి వారికి అండగా ఉంటామని భరోసానిచ్చారు.మహిళ పై జరిగింది హత్యాచారమే అని కుటుంబ సభ్యులు మీడియా సాక్షిగా చెప్పినా మంత్రి సీతక్క ఈ కేసుని పక్కతోవ పట్టించే తీరును నిరసిస్తూ మహిళకి న్యాయం జరగాలని గాంధీ హాస్పిటల్ ముందు బైటాయించిన శిల్పారెడ్డి గారు బాధిత మహిళా కుటుంబానికి జరిగిన అన్యాయం ని పక్కతొవ్వ పట్టించడానికి వచ్చిన మంత్రి

## మార్పు అంటే ఇదేనా?

సీతక్క ని నిలదీసి ఈ సంఘటనను అత్యాచారం హత్య యత్నం గానే చూడాలని కమ్యూనల్ ఇష్యూ గా చిత్రికరించవద్దని సూటిగా మంత్రిని హెచ్చరించారు. వెంటనే నిందితుడికి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, అత్యాచార హత్యయత్నం కేసులు పెట్టి ఉరిశిక్ష విధించి బాధిత మహిళకి న్యాయం చేకూర్చాలని లేనియెడల రాష్ట్ర మహిళా మోర్చా తరువున ముందు ముందు చెప్పట్టబోయే కార్యక్రమాలు తీవ్రంగా ఉంటాయని శిల్పారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

● రోజుకో అత్యాచారం, గంటకో అఘాయిత్యం, ఇదేనా మార్పు? ● మహిళా భద్రతకు అభయమివ్వని హస్తానికి అధికారమెందుకు ● మంత్రి సీతక్క ను అడ్డగించి నిలదీసిన మహిళా మోర్చా ● బాధితురాలికి న్యాయం జరిగేంత వరకు పోరాటం ● రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి

# ఖైరతాబాద్ గణేశునికి 75 అడుగుల కండువా

● 75 అడుగుల జంధ్యం, 75 అడుగుల గరిక గజమాల ● వినాయక చవితి రోజున సమర్పించనున్న ఖైరతాబాద్ పద్మశాలి సంఘం ప్రతినిధులు ● ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి, కార్యదర్శి సురేంద్రమోహన్





తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: విశ్వ ఖ్యాతమైన ఖైరతాబాద్ గణేశుని ప్రతి ఏడాది విధంగానే సాంప్రదాయం, ఆచారంలో భాగంగా ఈ ఏడాది కూడా వినాయక చవితి పర్వదిన సందర్భంగా ఖైరతాబాద్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గణనాథునికి 75 అడుగుల జంధ్యం, 76 అడుగుల కండువా, 75 అడుగుల గజమాల, సమర్పించనున్నట్లు ఖైరతాబాద్ పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు గుర్రం కొండయ్య, అధ్యక్షులు కడారి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి ఏలే స్వామి లు తెలిపారు. వినాయక చవితి శనివారం రోజున ఉదయం భారీ ఊరేగింపుతో 75 అడుగుల కండువాను 75 అడుగుల జంధ్యాన్ని 75 అడుగుల గరికమాలను దేవుళ్ళకి పట్టువస్త్రాలు సమర్పిస్తామని తెలిపారు. ఖైరతాబాద్ గణనాథునికి సమర్పించే భారీ చేనేత కండువా, జంధ్యం ను మీడియా ప్రతినిధుల సమక్షంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వినాయక చవితి రోజున రాజ్ దూత్ హోటల్ చౌరస్తా నుండి గుర్రపు బగ్గిలో పట్టు వస్త్రాలు ఊరేగించి ఊరేగింపుతో ఉగ్గు డోలు, గుస్సాడి నృత్యం, కోలాటంల సాంస్కృతిక పరిదర్శనతో వందలాదిమంది ఖైరతాబాద్ గణేష్ భక్తుల పద్మశాలి బంధువులతో వెళ్లి జంధ్యం, కండువా, గరిక మాల సమర్పించనున్నట్లు తెలిపారు. ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి. పార్థసారథి, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు, రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి సురేంద్రమోహన్, ఐఏఎస్ అధికారులు వెంకటేష్ నామాని, హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ విశ్వ ప్రసాద్, హైదరాబాద్ ట్రాఫిక్ డిసిపి రావిలాల వెంకటేశ్వర్లు తెలంగాణ రాష్ట్ర మాజీ అడ్వకేట్ జనరల్ బండ శివానంద ప్రసాద్ లు పాల్గొంటారని తెలిపారు. విశిష్ట అతిథులుగా కొండా లక్ష్మన్ ఉద్యానవన విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ భోగా నీరజ ప్రభాకర్, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరి కృష్ణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, పోస్టల్ సర్వీసెస్ డైరెక్టర్ కైరం కొండ సంతోష్ నేత, దక్షిణమత రైల్వే పిఆర్ఓ శ్రీధర్ శంకరయ్య, రేరా మెంబర్ జన్ను లక్ష్మీనారాయణ, తెలంగాణ హౌసింగ్ బోర్డ్ కార్యదర్శి బేతి రాజేశం, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్, పౌర సంబంధాల శాఖ మాజీ డైరెక్టర్

### బుడమేరుకు చంద్రబాబు డబ్బులు కేటాయించినా

# జగన్ పట్టించుకోలేదు

### తెదేపా నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జనం ప్రాణాలు పోయినా నాడు హెలికాప్టర్లలో ఏరియల్ సర్వేలు చేసిన జగన్.. నేడు వికటాట్ట హాసాలతో కుట్రలు చేస్తూ విషం చిమ్ముతున్నాడని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆరోపించారు. గురువారం మీడియాతో ఆయన మాట్లాడారు. కష్టాల్లో ఉన్న ప్రజల కోసం అర్ధరాత్రి అపరాత్రి అనికూడా చూడకుండా శ్రమిస్తున్న వ్యక్తి చంద్రబాబు శ్రమిస్తున్నారని ఆయన తెలిపారు. కవులూరు శాంతినగర్ వద్ద యుద్ధప్రాతిపదికన బుడమేరు గండ్లు పూడ్చివేత పనులను మంత్రి నిమ్మల రామానాయుడు తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ముఖ్యమంత్రే రంగంలో ఉంటే.. జగన్ రెడ్డి దెయ్యాలు వేదాలు వల్లించినట్లు మొసలి కన్నీరు కారుస్తున్నాడు. కొన్ని నిమిషాలు ఓదార్పు కార్యక్రమాలు చేపట్టి.. ప్రభుత్వంపై విషం చిమ్మే ప్రయత్నం చేశాడు. ఐదు సంవత్సారాల పాలనలో వ్యవస్థలను నాశనం చేశాడు. నాడే బుడమేరు నుండి 37,555 క్యూసెక్ ల వరద నీటిని కృష్ణా నదికి తరలించడానికి రూ. 464 కోట్లతో చంద్రబాబు టెండర్లు పిలిచి పనులు మొదలు పెట్టారని తెలిపారు. దాదాపు 150 కోట్లు ఖర్చు పెట్టారని, గత ఐదు సంవత్సరాల జగన్ పాలనలో పనులను నిలిపేశాడని తెలిపారు. ఈ ముంపుకు జగన్ నే ప్రధాన కారణం. బుడమేరు డైవర్స్ ఛానల్ పనులను ఎందుకు ఆపారో వరద బాధితులకు జగన్ రెడ్డే చెప్పాలి అని డిమాండ్ చేశారు. జగన్ రెడ్డి తప్పుడు, అహంకారపూరిత, మూర్ఖపు, రివర్స్ టెండర్ల నిర్ణయాల వలనే నేడు బుడమేరు నుండి బెజవాడ పైకి వరద పోటెత్తిందని తెలిపారు. జగన్ నిర్లక్ష్యం, తెలివితక్కువ తనం, ఆయన పిచ్చి పనుల వలనే ప్రజలకు ఇంతటి వ్యథ మిగిలింది. చంద్రబాబు ఇచ్చిన డబ్బులను ఖర్చు చేసి ఉంటే నేడు ఈ పరిస్థితి వచ్చేది కాదు. బుడమేరు వరద వలన లక్షల ఎకరాల్లో పంటలు నష్టపోవడమే కాకుండ.. లక్షలాది మంది ప్రజలు రోడ్డున పడ్డారు. అయినా ప్రజలకు సాయం చేయకపోగా విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.

# ఉగ్రరూపం దాల్చిన కొల్లేరు

● వరద నీరు ఇళ్లలోకి చేరి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ● నీట మునిగిన లంక గ్రామాలు ● చుట్టూ జలమయం త్రాగడానికి చుక్క నీరు లేదు ● కలుషితమైన మంచినీటి చెరువులు - జలమయమైన రహదారులు



ఏలూరు, సూర్య బ్యూరో : ఏలూరు జిల్లా పరిధిలోని ఏలూరు రూరల్ మండలం,మండవల్లి మండలం లోని లంక గ్రామాలు కొల్లేరు వరద ప్రవాహానికి జలమయమ య్యాయి.వివరాల్లోకి వెళ్తే లంక గ్రామాలైన పెనుమాకలంక, ఇంగిలిపాకలంక,ఆనందపురం, తకెళ్ళపాడు,నుచ్చిమిల్లి వులపర్రు గ్రామాలు చుట్టూ వరద నీరు చేరింది.ఎగువ నుంచి వచ్చే వరద ప్రవాహంతో కాలువలు, రోడ్లు పూర్తిగా మునిగిపోయాయి.వరద నీరు ఇళ్లలోకి చేరి ప్రజలు త్రీవర ఇబ్బందులు పడుతున్నారు.చుట్టూ నీరు ఎంత ఉన్న, త్రాగడానికి చుక్క మంచి నీరు మాత్రం కరువు అయ్యింది.పక్క ఊరికి వెళ్లి మంచి నీరు తెచ్చుకుందాం అన్న రహదారులు మొత్తం నీటి తో కప్పబడ్డాయి.ఏది దారో, ఏది పంట బోదో తెలియక ప్రయాణానికి అవస్థలు పడుతున్నారు.వరద ఎంత ఎక్కువ ఉన్నప్పటికీ సొంత ఇల్లు వదిలి రావడానికి సఖ్యత చూపడం లేదు.దీంతో ప్రజలు ఈ వరద ఎప్పటికీ తగ్గుతుందో, నీటి మట్టం ఎప్పటికీ తగ్గుతుంది అని ఎదురు చూస్తున్నారు.కైకలూరు నుండి ఏలూరు వెళ్లే వాహనాలను నిలిపివేసిన అధికారులు బుడమేరు నుండి భారీగా వరద నీరు కొల్లేరు కు చేరుకోవాడంతో కైకలూరు నుండి ఏలూరు వెళ్లే రహదారి పై మూడు అడుగులు మేర ప్రవహిస్తున్న వరద నీరు బస్సు లు భారీ వాహనాలు మినహా అన్ని వాహనాలు ల ను





నిలిపివేసిన అధికారులు చిన్న ఎడ్లగాడి, పెదాయెడ్లగాడి వద్ద భారీ గా రహదారి పై ప్రవహిస్తున్న వరద నీరువరద ఉధృతి పెరుగుతుందటంతో బయోందోళన లో కొల్లేరు లంక గ్రామాల ప్రజలు ఇప్పటికే మండవల్లి మండలం మణుగూలూరు లంక, పెనుమాకలంక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.



### వరద బాధితులకు

# మంత్రి గొట్టిపాటి రూ.కోటి సాయం

● నాలుగు రోజులుగా లక్షమందికి పైగా సాయం ● ఆహార ప్యాకెట్లు, పాల ప్యాకెట్లు, వాటర్ బాటిళ్లు పంపిణీ ● బాధితులను ఆదుకునే దిశగా దాతలు ముందుకు రావాలి : మంత్రి గొట్టిపాటి




అద్దంకి, మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మరోసారి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. భారీ వరదల కారణంగా ఇబ్బంది పడుతున్న ప్రజలకు తన వంతు సహాయం అందించారు. విజయవాడ, బాపట్ల, రేపల్లె వంటి ప్రాంతాల్లో సాయం కోసం ఎదురు చూస్తున్న వరద బాధితుల కోసం సుమారు కోటి రూపాయలకు పైగా ప్రత్యక్ష సాయాన్ని అందించారు. వరద బాధితులకు అండగా నిలబడేందుకు తొలి రోజు నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు అద్దంకి నియోజకవర్గం నుంచి ఆహార ప్యాకెట్లు, వాటర్ బాటిళ్లు, పాలును అందించారు. తొలి రోజు సుమారు 40 వేలకు పైగా ఆహార ప్యాకెట్లును విజయవాడలోని సింగ్ నగర్ చుట్టు పక్కల ప్రాంతాల్లో పంపిణీ చేశారు. ప్రతీ ఒక్క ఆహార ప్యాకెట్ తో పాటు వాటర్ బాటిల్ కూడా ఉంచారు. అంతేగాక అదే రోజు మరో 25 వేల వాటర్ బాటిళ్లను బాధితుల కోసం పంపించారు. రెండో రోజూ కూడా అరవై వేల ఆహార ప్యాకెట్లను, వాటర్ బాటిళ్లను విజయవాడలోని రాజరాజేశ్వరి నగర్, సింగ్ నగర్ ప్రాంతాలతో పాటు సొంత జిల్లా బాపట్లలోని పునరావాస కేంద్రాల్లో ఉన్న బాధితులకు పంపిణీ చేశారు. మూడవ రోజు వరదల్లో చిక్కుకున్న చిన్నపిల్లలు, వృద్ధుల కోసం 15 వేల పాల ప్యాకెట్ల, 30 వేల వాటర్ బాటిళ్లను సేకరించి విజయవాడలోని ఓల్డ్ రాజరాజేశ్వరి పేటకు పంపించారు. అంతేగాకుండా బాపట్ల జిల్లాలోని లంక గ్రామాలకు కూడా పాల ప్యాకెట్లతో పాటు వాటర్ బాటిళ్లను అందించారు. నాలుగో రోజు గొల్లపూడి, సింగ్ నగర్, వైఎస్ఆర్ కాలనీ లోని వరద బాధితులకు పాల ప్యాకెట్లతో పాటు, మంచి నీటి బాటిళ్లను అందించారు. మొత్తంగా గడిచిన నాలుగు రోజులుగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ వరద బాధితుల కోసం కోటి రూపాయిల మేర తక్షణ సాయాన్ని అందించారు. విజయవాడ, బాపట్ల లోని వివిధ ప్రాంతాల్లో వరద బాధితులకు తాను చేయదగిన సాయం అందించినట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఒకవైపు బాపట్లలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తూనే తన అనుచరుల సాయంతో బాధితులకు ఎప్పటికప్పుడు ఆహారం, నీరు, పాలు అందించగలిగినట్లు పేర్కొన్నారు. వరద బాధితులకు సాయం చేసేందుకు దాతలు, కంపెనీలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరారు.

# బాధితురాలికి కార్పొరేట్ వైద్యం అందించాలి

● నిందితులను కఠినంగా శిక్షించాలి ● దోషులకు మద్దతు పలుకుతున్న స్థానిక డిఎస్పిని సస్పెండ్ చేయాలి ● గిరిజన ప్రాంతంలో చట్ట వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ముస్లింలను ఖాళీ చేయించాలి ● రాష్ట్ర ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాలకు స్వస్తి చెప్పాలి ● గిరిజన మహిళలపై దాడిని ఖండిస్తూ.. మానవహక్కులు, మహిళా సంఘాలు స్పందించాలి




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సభ్య సమాజం విస్తు పోయేలా చోటు చేసుకున్న జైనూరు సంఘటనను విశ్వహిందూ పరిషత్ తీవ్రంగా ఖండించింది. ఆసిఫాబాద్ జిల్లా జైనురులో గిరిజన మహిళ ను చంపేందుకు తీవ్రంగా ప్రయత్నించిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసింది. ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న గిరిజన మహిళ కు మెరుగైన వైద్యం అందించేందుకు కార్పొరేట్ హాస్పిటల్ లో చికిత్స చేయించాలని డిమాండ్ చేసింది. గురువారం విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యాలయంలో హిందూ పరిషత్ జాతీయ అధికార ప్రతినిధి రావినూతల శశిధర్, రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సునీత రామ్మోహన్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. ఈ రాష్ట్రంలో గిరిజనులపై దాడులు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ ఓట్ల కోసం పాకులాడటం సిగ్గుచేటు అన్నారు. చట్ట వ్యతిరేకంగా గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న ముస్లింలను అక్కడి నుంచి తరిమివేయాలని డిమాండ్ చేశారు. గిరిజన సంప్రదాయాలను ధ్వంసం చేస్తూ గిరిజన మహిళలపై అత్యాచారాలు చేస్తున్న దుర్మార్గులపై కఠిన శిక్షలు విధించాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు చొరవ తీసుకొని ఈ విషయంపై బాధితురాలికి న్యాయం చేయాలన్నారు. అత్యాచారానికి యత్నించిన ముస్లిం యువకులను బహిరంగంగా శిక్షించాలని.. మరోసారి హిందూ మహిళల వైపు చూడకుండా గట్టి చర్యలు చేపట్టాలన్నారు. జైనూర్ సమీపంలో ఆటోలో ఒంటరిగా వెళ్తున్న మహిళపై అత్యాచారం చేసేటందుకు ప్రయత్నించడంతో.. ప్రతిఘటించిన మహిళను చంపేయాలనే కుట్రతో బండరాళ్లతో మోదడం అత్యంత ఘోరమన్నారు. మహిళా చనిపోయిందని భావించి, ఆమెపై ఉన్న నగలను దొంగలించి వెళ్లిపోవడం అత్యంత హేయమన్నారు. అదృష్టవహస్తు మహిళ బతికి ఇంటికి రావడంతో విషయం వెలుగులోకి వచ్చిందని.. లేదంటే మహిళా హత్య ను రోడ్డు ప్రమాదంగా చిత్రించే కుట్ర చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంతటి ఘోరం జరుగుతున్నప్పటికీ బాధితుల ఇల్ల పైనే దాడులు చేసి, ఇల్లను తగలబెట్టడం రాక్షసత్వానికి నిదర్శనం అన్నారు. జైనురు తగలబడుతున్నప్పటికీ స్థానిక పోలీసు యంత్రాంగం నిందితులకే వత్తాసు పలికే విధంగా వ్యవహరించాయని ఆరోపించారు. స్థానిక డిఎస్పి నీ వెంటనే సస్పెండ్ చేయాలని విశ్వహిందూ పరిషత్ నేతలు డిమాండ్ చేశారు.హిందూ వ్యతిరేక చర్యలకు మద్దతు పలకడం ఏమాత్రం తగదని రాష్ట్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా వ్యతిరేకించారు. గిరిజనులపై రాష్ట్ర ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే వెంబడే ఆ ప్రాంతం నుంచి ముస్లింలను ఖాళీ చేయించి, గిరిజన హక్కులను కాపాడాలన్నారు. గిరిజన సంస్కృతి సంప్రదాయాలపై జరుగుతున్న దాడులను అరికట్టి గిరిజనులను రక్షించాలని వారు డిమాండ్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ జగదీశ్వర్, రాష్ట్ర ప్రచార సహ ప్రముఖ్ రేగు అనిల్ పాల్గొన్నారు.



ఖమ్మం వరద బాధితులకు రూ.1 కోటి విరాళం ఇచ్చిన బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ బండి పార్థసారథి రెడ్డి



ఖమ్మం, (సూర్య బ్యూరో): ఖమ్మంలో మున్నేరు వరద బాధితుల సహాయార్థం కోటి రూపాయల చెక్కును హెటిరో డ్రగ్స్ అధినేత ఎంపీ బండి పార్థసారథి రెడ్డి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌కు అందజేశారు.
కోటి రూపాయలతో పాటు లక్షలాది విలువచేసే మందులు వితరణ, వారం రోజులు పాటు ఖమ్మంలోనే సేవలు అందించనున్న సింధు హాస్పిటల్ డాక్టర్లు.

# బ్రిటీష్ కాలం నుంచి వెంటాడుతున్న బుడమేరు సమస్య

### 1956లో అప్పటి ఉపముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి ప్రతిపాదనలు రూపొందించారు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : బుడమేరు వాగు సమస్య ఇప్పటిది కాదు. ఎప్పుడో బ్రిటీష్ కాలం నుంచి వాగు సమస్య కొనసాగుతుందని రికార్డులు చెబుతున్నాయి. అయితే రాజకీయ పార్టీలు వాస్తవాలను తెలుసుకోకుండా ఒక పార్టీపై మరో పార్టీ విమర్శలు చేసుకుంటున్నాయి. సాగునీటి రంగ నిపుణులు, కృష్ణా, పశ్చిమగోదావరి రైతు సంఘాల నాయకులు మాత్రం ఈ వాగు సమస్య పరిష్కారానికి ఎప్పటి నుంచో జరుగుతున్న ప్రయత్నాలను వివరిస్తున్నారు. బుడమేరు వాగు సమస్యను పరిష్కరించాలని కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లా రైతులు శతాబ్ద కాలంగా విజ్ఞప్తి చేస్తున్నాసమస్య పరిష్కారం కాలేదు. బ్రిటీష్ వలస పాలనలో చర్చ జరిగిన ఈ సమస్య 100 ఏళ్ల తర్వాత కూడా చాలా తక్కువ పురోగతిని సాధించింది. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు గతంలోనే బుడమేరు పథకాన్ని రూపొందించారు. ప్రకాశం బ్యారేజీ నిర్మాణం తరువాత బుడమేరు వాగు వల్ల ఏర్పడిన ముంపు సమస్యను పరిష్కరించడానికి ప్రతిపాదనలు, ఆ తరువాత చర్చలు జరిగినప్పటికీ పురోగతి లేదు. కొల్లేరు ప్రాంత రైతులు బుడమేరును కృష్ణానదిలోకి మళ్లించాలని, రిజర్వాయర్‌ను నిర్మించి వరద ముప్పును తగ్గించాలని ఇప్పటికీ కోరుతున్నారు. 1956లో అప్పటి ఉపముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి నీటిపారుదల ప్రాజెక్టులకు రూ.50 లక్షలు కేటాయించారని, బుడమేరు డైవర్షన్ ఛానల్‌కు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ప్రకటించారు. అయితే ప్రకాశం బ్యారేజీకి అనుమతి రాకముందే మళ్లింపు పనులు ప్రారంభించినా నేటికీ ప్రాజెక్టు అసంపూర్తిగానే ఉంది. ఒక శతాబ్దానికి పైగా బుడమేరు వరదల వినాశకరమైన ప్రభావాల గురించి ప్రభుత్వానికి తెలుసునని చారిత్రక రికార్డులు వెల్లడిస్తున్నాయి. జనవరి 1917లో బ్రిటీష్ ప్రభుత్వం 9,700 ఎకరాల భూమి ముంపునకు గురై, గణనీయమైన పంట నష్టం వాటిల్లిందని, రూ. 5,000 నష్టం వాటిల్లిందని అంగీకరించింది. ఏప్రిల్ 1956లో, భీమవరం సోషలిస్ట్ పార్టీ రైతుల తరవున సంజీవరెడ్డికి రిజర్వాయర్ మరియు డైవర్షన్ ఛానల్ నిర్మించి రైతులకు మరింత నష్టం జరగకుండా చేయాలని విజ్ఞప్తి చేసింది. అనేక ప్రకటనలు మరియు పాక్షిక ప్రయత్నాలు చేసినప్పటికీ, బుడమేరు సమస్య కొనసాగుతోంది. తెలంగాణలోని ఖమ్మం జిల్లాలో పుట్టిన ఈ వాగు కృష్ణా జిల్లా వెలగలేరు సమీపంలో విడిపోయి అందులో కొంత భాగం విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్ (వీటీపీఎస్) వైపు వెళుతోంది. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఛానెల్‌ని విస్తరించి దారి మళ్లించే ప్రయత్నాలు జరిగాయి, అయితే వీటీపీఎస్‌లు ఈ ప్రణాళికను వ్యతిరేకించారు. వెలగలేరు రెగ్యులేటర్‌తో వాగును నియంత్రించడం ద్వారా బుడమేరు ప్రవాహాన్ని సముద్రం వైపు మళ్లించడం మరియు ప్రకాశం బ్యారేజీ దిగువన కృష్ణా నదికి అనుసంధానించే బుడమేరు డైవర్షన్ ఛానల్ (బ్రా) నిర్మించడం ఒక ప్రతిపాదిత పరిష్కారం. బ్రా 10,500 క్యూసెక్కుల ప్రవాహ సామర్థ్యంతో నిర్మించబడింది, అయితే నిపుణులు దీనిని 17,500 క్యూసెక్కులకు పెంచాలని సిఫార్సు చేస్తున్నారు పోలవరం కుడికాలువ కెనాల్ డిజైన్ సామర్థ్యానికి అనుగుణంగా. అయితే, బ్రా సామర్థ్యాన్ని పెంచే ముందు, బుడమేరు వెంబడి ఉన్న ఆక్రమణలను తొలగించాల్సిన అవసరం ఉంది, ముఖ్యంగా విజయవాడ నగరంలో ఈ ఆక్రమణలను తొలగించి, ఎత్తన వరద బ్యాంకులను నిర్మించిన తర్వాత మాత్రమే విజయవాడకు వరద ముప్పును తగ్గించవచ్చు. కానీ రాజకీయ పార్టీలు తమ రాజకీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు ఆక్రమణలపై చర్యలు తీసుకోవడానికి వెనుకాడుతున్నాయి. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం 2014 మరియు 2019 మధ్య బ్రా ప్రాజెక్ట్ కోసం నిధులు కేటాయించింది, కానీ గణనీయమైన పురోగతి లేదు. బీడీసీని ముందుకు తీసుకెళ్లడంలో వైఎస్సార్‌సీపీ పూర్తిగా విఫలమైందని టీడీపీ ఆరోపించింది. రాజకీయ పార్టీలు తమ నిందల ఆటను కొనసాగిస్తున్నందున, ఈ శతాబ్ద కాలంగా అపరిష్కృతంగా ఉన్న ఈ సమస్యకు ఆంధ్రప్రదేశ్ ప్రజలు, ముఖ్యంగా రైతులు బాధితులుగా మిగిలిపోయారు. నిర్ణయాత్మక చర్యలు మరియు దీర్ఘకాలిక పరిష్కారాలు లేకుండా, బుడమేరు వాగు విజయవాడ మరియు పరిసర ప్రాంతాలకు ముప్పుగా కొనసాగుతుంది.

# భారత న్యాయ వ్యవస్థలో కొత్త అధ్యాయం

పట్నా: భారత న్యాయవ్యవస్థలో ఇటీవల నూతన అధ్యాయం మొదలైంది. ఈ ఏడాది జులై 1 నుంచి భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియమ్(బీఎస్ఏ) అమల్లోకి వచ్చాయి. కాగా.. ఈ కొత్త నేర చట్టాల కింద తాజాగా తొలి శిక్ష పడింది. ఓ హత్య కేసుకు సంబంధించి బిహార్లో ఇద్దరికి న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. ఘటన జరిగిన 48 రోజుల్లోనే వారికి దోషులుగా తేల్చి శిక్ష ఖరారు చేయడం గమనార్హం. బిహార్ లోని శరణ్ జిల్లాలో జులై 17న మూక హత్యలు జరిగాయి. ధనాదిహ్ గ్రామానికి చెందిన తారకేశ్వర్ సింగ్ కుటుంబంపై దుండగులు దాడి చేశారు. డాబాపై నిద్రిస్తున్న వారిని విచక్షణా రహితంగా పొడిచారు. ఈ ఘటనలో తారకేశ్వర్, ఆయన ఇద్దరు కుమార్తెలు ప్రాణాలు కోల్పోగా.. భార్య తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై భారతీయ న్యాయ సంహిత కింద కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే దాడికి పాల్పడిన సుధాన్షు కుమార్, అంకిత్ను పోలీసులు అరెస్టు చేశారు. ఘటన జరిగిన 14 రోజుల్లోనే వీరిపై ఛార్జ్షీట్ దాఖలుచేశారు. విచారణ జరిపిన న్యాయస్థానం వీరిద్దరినీ దోషులుగా తేలుస్తూ వీరికి జీవిత ఖైదు విధిస్తూ సెషన్స్ కోర్టు శిక్ష ఖరారు చేసింది. దీనిపై పబ్లిక్ ప్రాసిక్యూటర్ మాట్లాడుతూ కొత్త నేర చట్టాల కింద దేశంలో తొలి శిక్ష ఇదేనని తెలిపారు.



# ప్రధాని మోడీకి బైడెన్ ఫోన్ కాల్



- బంగ్లాదేశ్ అనిశ్చితి.. రాజకీయ అస్థిరతపై ఆరా
- ప్రజల భద్రత, ప్రజాస్వామ్య సంస్థల భవిష్యత్తు గురించి చర్చలు
- త్వరగా సాధారణ స్థితి నెలకొల్పాల్సిన అవసరం ఉందన్న అమెరికా
- భారత్, అమెరికా మధ్య చర్చల గురించి శ్వేతసౌధం ప్రకటన

వాషింగ్టన్: ప్రధాని మోడీ, అమెరికా అధ్యక్షుడు బైడెన్ ఫోన్కాల్లో సంభాషించుకున్నారని తాజాగా వైట్హౌస్ వెల్లడించింది. బంగ్లాదేశ్లో నెలకొన్న అనిశ్చితిపై గతవారం వారిద్దరూ తమ ఆందోళనలను పంచుకున్నారని తెలిపింది. ఆ దేశంలో ప్రజల భద్రత, ప్రజాస్వామ్య సంస్థల భవిష్యత్తు గురించి బైడెన్ తన ఆందోళనను వెలిబుచ్చారని పేర్కొంది. ప్రధాని మోడీ–జో బైడెన్ ఫోన్కాల్లో మాట్లాడుకున్నారని వైట్హౌస్ వెల్లడించింది. ఇదివరకు భారత్ కూడా ఈ ఫోన్కాల్ గురించి వెల్లడించింది. బంగ్లాలో మైనారిటీలు, ముఖ్యంగా హిందువుల భద్రత, త్వరగా సాధారణ స్థితిని నెలకొల్పాల్సిన అవసరాన్ని చాటిచెప్పినట్లు తెలిపింది. రిజర్వేషన్లపై విద్యార్థుల నిరసనలు హింసాత్మకంగా మారడంతో ప్రధానిగా ఉన్న హసీనా ఇటీవల వైదొలగిన విషయం తెలిసిందే. ఆమె ప్రస్తుతం భారత్లో ఆశ్రయం పొందుతున్నారు. మరోవైపు దేశాధ్యక్షుడు పార్లమెంటును రద్దు చేశారు. తాత్కాలిక పరిపాలన యంత్రాంగానికి మహమ్మద్ యూనస్ సారథిగా నియమితులయ్యారు. జులై నుంచి దశలవారీగా జరిగిన ఆందోళనల్లో 400 మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. అలాగే హసీనాపై పలు కేసులు నమోదయ్యాయి. హసీనా, ఆమె బంధువుల దౌత్య పాస్పోర్టును తాత్కాలిక ప్రభుత్వం రద్దు చేసింది. షేక్ హసీనాను భారత్ తమ దేశానికి అప్పగిస్తుందా, లేదా అని అక్కడి తాత్కాలిక ప్రభుత్వం ప్రశ్నించిన సంగతి తెలిసిందే. అంతర్జాతీయ మీడియా వివరాల ప్రకారం విదేశీ వ్యవహారాల సలహాదారు ఎండీ తౌహిద్హుస్సేన్ మీడియాతో మాట్లాడుతూ హసీనాను బంగ్లాకు రప్పించడానికి యూనస్ ప్రభుత్వం ఏమైనా చేస్తుందని పేర్కొన్నారు. ఆమెను బంగ్లాకు అప్పగించాలని భారత్ను ఎన్నిసార్లు అడిగినా జవాబు లేదని అసహనం వ్యక్తంచేశారు. హసీనాను అప్పగించాలా, వద్దా అనే విషయంపై నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత భారత్పైనే ఉందని వ్యాఖ్యానించారు. భారత్తో బంగ్లాదేశ్ ద్వైపాక్షిక సంబంధాల విషయంలో హసీనా అప్పగింత అంశం కీలక పాత్ర పోషిస్తుందని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ తేల్చిచెప్పింది.

# యువత ఓట్ల కోసం సీక్రెట్ వెపన్ ఉపయోగిస్తా

- ఎన్నికల ప్రచారంలో కొడుకును రంగంలోకి దింపిన ట్రంప్



వాషింగ్టన్: మరికొద్ది నెలల్లో జరగనున్న అధ్యక్ష ఎన్నికల్లో ఓటర్లను ఆకట్టుకునేందుకు అభ్యర్థులు కమలా హారిస్, డొనాల్డ్ ట్రంప్ విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా ఈసారి ఎన్నికల్లో జనరేషన్ జీ ఓటర్లు కీలక పాత్ర పోషించనున్నారు. దీంతో 41 మిలియన్ల మంది యువ ఓటర్లపై అభ్యర్థులు ప్రధానంగా దృష్టి సారించారు. సోషల్ ఇన్ఫ్లుయెన్సర్లతో వీరిని ఆకట్టుకునేందుకు కమలా హారిస్ ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జనరేషన్ జీను ఆకట్టుకునేందుకు తన వద్ద ఓ 'సీక్రెట్ వెపన్' ఉందన్నారు. మరి ఆయన చెప్పిన సీక్రెట్ వెపన్ ఎవరంటే.. స్వయానా ఆయన కుమారుడు బారన్ ట్రంప్. ఈ ఎన్నికల్లో తన 17 ఏళ్ల కుమారుడే తనకు 'ట్రంప్ కార్డ్' అని అంటున్నారీ మాజీ అధ్యక్షుడు. ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన 'సీక్రెట్ వెపన్' గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. "బారన్ ఓ మంచి కుర్రాడు. నా దృష్టిలో అతడు ఎప్పటికీ చిన్నపిల్లాడే. నా కుమారుడు ఓ మంచి అథ్లెట్. చాలా తెలివైన వ్యక్తి. ప్రజల దృష్టిని ఆకర్షించాడు. యువతను ఆకట్టుకోవడం ఎలాగో అతడికి బాగా తెలుసు. జనరేషన్ జీ ఓటర్ల విషయంలో మేం విజయం సాధించినట్లే" అని ట్రంప్ చెప్పారు.

ట్రంప్–మెలానియాల కుమారుడైన బారన్ కొంతకాలంగా రాజకీయాల్లో చురుగ్గా ఉంటున్నాడు. ఆ మధ్య ఫ్లోరిడాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నాడు. ఇదిలా ఉండగా.. తాజాగా వెలువడుతున్న సర్వేల్లో ట్రంప్, హారిస్ మధ్య హోరాహోరీ పోటీ నెలకొంది. అయితే యువ ఓటర్లలో మాత్రం హారిస్ కంటే మాజీ అధ్యక్షుడు నాలుగు పాయింట్లు ముందంజలో ఉన్నారు. అటు ప్రచారంలోనూ ట్రంప్ ఈ ఓటర్లపై ప్రత్యేక దృష్టిసారించారు.

# భారత్ లోనూ 'సింగపూర్'లు సృష్టిస్తాం: మోడీ

- అభివృద్ధి చెందుతున్న దేశాలకు సింగపూర్ ఓ మోడల్
- సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్ తో మోడీ చర్చలు
- కేవలం భాగస్వామ్య దేశం కాదు.. లక్ష్యాల సాధనకు సహకరించుకోవడం ఆనందంగా ఉంది: మోడీ

సింగపూర్: అభివృద్ధి చెందుతున్న దేశాలకు సింగపూర్ ఓ నమూనా అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. భారత్ కూడా స్వయంగా అనేక 'సింగ్పూర్'లను సృష్టించాలనుకుంటోందన్నారు. సింగపూర్ పర్యటనలో భాగంగా ఆ దేశ ప్రధాని లారెన్స్ వాంగ్తో చర్చలు జరిపారు. ఇది కేవలం ఇది భాగస్వామ్య దేశం కాదని.. అభివృద్ధి చెందుతోన్న దేశాలకు సింగపూర్ ఓ స్ఫూర్తి అని అభివర్ణించారు. "భారత్లో అనేక సింగపూర్లను సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీన్ని సాధించేందుకు మనం సహకరించుకోవడం సంతోషంగా ఉంది. మంత్రుల స్థాయిలో నిర్వహించిన చర్చలు ఇందుకు ఓ మార్గనిర్దేశం అవుతాయి" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

ప్రధానిగా లారెన్స్ బాధ్యతలు చేపట్టిన తొలిసారి భేటీ అయ్యామని గుర్తుచేసిన మోదీ.. యువ నాయకత్వంలో సింగపూర్ మరింత పురోగతి సాధిస్తుందని ఆకాంక్షించారు. నైపుణ్య శిక్షణ, డిజిటలైజేషన్, మొబిలిటీ, తయారీ, సెమీకండక్టర్లు, ఏఐ, ఆరోగ్య సంరక్షణ, సైబర్ సెక్యూరిటీ తదితర రంగాల్లో సహకరించుకోవడంపై ఇరువురం చర్చించామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇదిలాఉంటే, సింగపూర్ ప్రధానిగా లారెన్స్ వాంగ్ మే నెలలో బాధ్యతలు చేపట్టారు. రెండు దశాబ్దాల పాటు అధికారంలో కొనసాగిన లీ సీన్ లూంగ్ (72) వైదొలగడంతో డిప్యూటీ పీఎంగా ఉన్న లారెన్స్ ఆ బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే.

**సెమీ కండక్టర్ కంపెనీని సందర్శించిన మోడీ:** సింగపూర్ పీఎం వాంగ్ ఆహ్వానం మేరకు రెండు రోజుల పర్యటనకు అక్కడికి వెళ్లిన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గురువారం సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ రంగంలో ప్రముఖ కంపెనీ అయిన ఏఈఎం హోల్డింగ్స్ లిమిటెడ్ను సందర్శించారు. ఇద్దరు నేతలు గ్లోబల్ సెమీకండక్టర్ పరిశ్రమలో కంపెనీ పాత్ర, దాని కార్య కలాపాలు, భారతదేశం కోసం ప్రణాళికల గురించి చర్చిస్తున్నట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. సింగపూర్ సెమీ కండక్టర్ ఇండస్ట్రీ అసోసియేషన్ అక్కడి సెమీకండక్టర్ ఎకోసిస్టమ్ అభివృద్ధి, భారత్తో సహకారానికి ఛాన్సులపై ప్రధాని మోడీకి తెలియజేసింది. సింగపూర్లో శిక్షణ పొందుతున్న భారతీయ ఇంటర్న్లతో పాటుఎంటర్ప్రైజ్ సింగపూర్ ఇండియా రెడీ టాలెంట్ ప్రోగ్రామ్ కింద భారతదేశాన్ని సింగపూర్ ఇంటర్న్లు సందర్శించారు. పని చేస్తున్న భారతీయ ఇంజనీర్లను ప్రధాన మంత్రి మోడీ



కలుసుకుని వారితో సంభాషించారు. ఈ సందర్భంగా ఈ ఏడాది సెప్టెంబర్ 11 నుంచి 13 తేదీల్లో గ్రేటర్ నోయిడాలో జరగనున్న సెమికాన్ ఇండియా ఎగ్జిబిషన్లో పాల్గొనాల్సిందిగా సింగపూర్ సెమీకండక్టర్ కంపెనీలను భారత ప్రధాని ఆహ్వానించారు. సింగపూర్లో బాగా అభివృద్ధి చెందిన చాలా సెమీకండక్టర్ పరిశ్రమలు ఉన్నాయి. భారత్లో చిప్ల తయారీకి కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించిన నేపథ్యంలో రెండు దేశాల మధ్య స్నేహపూర్వక, మెరుగైన వాణిజ్య అవకాశాల పరంగా మోడీ పర్యటన కీలకమైంది.

# ఉక్రెయిన్‌తో శాంతి చర్చలకు సిద్ధం

- భారత్, చైనా, బ్రెజిల్ సహకరించాలి: పుతిన్



మాస్కో: దాదాపు రెండు న్నరేళ్లుగా ఎడతెరిపిలేని దాడులతో ఉక్రెయిన్ని ఉక్కిరి బిక్కిరి చేస్తున్న రష్యా తాజాగా శాంతి చర్చల ప్రస్తావన తెచ్చింది. కీవ్తో చర్చలకు సిద్ధంగా ఉన్నామన్నారు. భారత్, చైనా, బ్రెజిల్ దేశాలు మాస్కో–కీవ్ మధ్య శాంతి చర్చలకు మధ్యవర్తిత్వం వహించగలవని రష్యా అధ్యక్షుడు పుతిన్ పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఓ ఆంగ్ల వార్తా సంస్థ వెల్లడించింది. ఇప్పటికే యుద్ధం మొదలైన తొలి వారంలోనే తుర్కియేలోని ఇస్తాంబుల్లో కుదిరిన ప్రాథమిక ఒప్పందాన్ని ఉక్రెయిన్ అమల్లోకి తేలేదని ఆయన విమర్శించారు. ఆ ఒప్పందం ఆధారంగానే భవిష్యత్తులో శాంతి చర్చలు జరుగుతాయని పేర్కొన్నారు. వ్లాదివాస్తోక్లో జరుగుతున్న ఈస్టర్న్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సు సందర్భంగా పుతిన్ ఓ ప్రశ్నకు సమాధానంగా ఈ విషయం వెల్లడించారు. తాము ఉక్రెయిన్తో చర్చలకు సిద్ధంగానే ఉన్నమన్నారు. తాము ఎన్నడూ వాటిని తిరస్కరించలేదని గుర్తు చేశారు. అసంబద్ధ డిమాండ్ల ఆధారంగా వీటిని చేపట్టలేమని పుతిన్ చెప్పారు. "ఇస్తాంబుల్లో జరిగిన చర్చల్లో ఉక్రెయిన్ అధ్యక్షుడి ప్రతినిధుల బృందం ఒప్పందంపై సంతకం చేసింది. అంటే ఆ షరతులపై ఉక్రెయిన్ సంతృప్తిగా ఉన్నట్లే లెక్క. అమెరికా, ఐరోపాల ఒత్తిడి కారణంగానే ఇది అమల్లోకి రాలేదు. రష్యాను వ్యూహాత్మకంగా ఓడించాలని కొన్ని ఐరోపాదేశాలు కలగంటున్నాయి' అని పుతిన్ వివరించారు..మరోవైపు క్రెమ్లిన్లో పుతిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ మాట్లాడుతూ శాంతి ప్రక్రియలో భారత్ కీలకమని పేర్కొన్నారు. ఆయన ఈస్టర్న్ ఎకనామిక్ ఫోరం వద్ద ఓ పత్రికప్రతినిధితో మాట్లాడుతూ భారత ప్రధాని మోదీ–పుతిన్ మధ్య నిర్మాణాత్మక, స్నేహపూర్వక సంబంధాలున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రధాన భాగస్వాములతో నేరుగా మాట్లాడే అవకాశం ఉందన్నారు. ఇక మోదీకి మాస్కో, కీవ్, వాషింగ్టన్తో ఉన్నాయని.. దిల్లీ ఈ సౌలభ్యాన్ని వినియోగించుకొని శాంతికి బాటలు వేయవచ్చన్నారు. మరోవైపు ఈ యుద్ధంలో తమ వైఖరిని కూడా క్రెమ్లిన్ తేల్చిచెప్పింది. ఉక్రెయిన్లో తన లక్ష్యాలు సాధించేంత వరకు రష్యా సైనిక చర్యను కొనసాగిస్తుందని పెస్కోవ్ పేర్కొన్నారు. అమెరికా, ఐరోపా దేశాలకు దౌత్య పరిష్కారంలో ఆసక్తి లేదని విమర్శించారు. విదేశీ సైనిక నిపుణులు ఉక్రెయిన్లో చేపట్టిన యుద్ధ శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని ఆరోపించారు. అమెరికా ఎన్నికలపై పెస్కోవ్ మాట్లాడుతూ ట్రంప్తో పోలిస్తే కమలాహారిస్ను అంచనావేయడం తేలికని పేర్కొన్నారు. ఇక ఉక్రెయిన్ మంత్రి వర్గంలో జరుగుతున్న మార్పులను జాగ్రత్తగా గమనిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇవేవీ శాంతి చర్చలపై పెద్దగా ప్రభావం చూపించవని అభిప్రాయపడ్డారు.

# ఆ హైజాక్ వెనక పాకిస్థాన్ హస్తం



ఢిల్లీ: ఇండియన్ ఎయిర్లైన్స్కు చెందిన ఐసీ 814 హైజాక్ వెనకాల పూర్తిగా పాకిస్థాన్ హస్తం ఉందని మాజీ దౌత్యవేత్త గోపాలస్వామి పార్థసారధి పేర్కొన్నారు. తాజాగా ఈ విమానం హైజాక్పై నెట్ఫ్లిక్స్లో వెబ్సిరీస్ విడుదలైంది.

- మాజీ దౌత్యవేత్త గోపాలస్వామి పార్థసారధి
- పాకిస్థాన్‌లో భారత రాయబారిగా పనిచేసిన గోపాలస్వామి
- ఐసీ 814 హైజాక్ ఘటన టైంలో పాక్ లోనే ఉన్న పార్థసారధి
- ఐఎస్ఐ స్పందించిన తీరును బయటపెట్టిన మాజీ దౌత్యవేత్త

దీనిలో చూపించిన పలు అంశాలపై వివాదం చెలరేగిన నేపథ్యంలో గోపాలస్వామి స్పందన ప్రాధాన్యం సంతరించుకొంది. ఐసీ 814 హైజాక్ సమయంలో ఆయన పాకిస్థాన్లో భారత రాయబారిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన తాజాగా ఇండియాటుడే పత్రికతో మాట్లాడుతూ.. నాడు పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ ఎలా స్పందించిందనే విషయాన్ని పార్థసారధి వెల్లడించారు. "అది పూర్తిగా పాకిస్థాన్ పనే. దానిలో పాల్గొన్న ఉగ్రవాదులు ఆ దేశస్థులే. వారు విడుదల చేయించుకొన్నవారు అక్కడి పాకిస్థానీలనే. ఈ మొత్తం వ్యవహారంలో అలై?దా ఉందని చెప్పడం మరీ ఊహాజనితం. పాకిస్థాన్ కోసం హైజాక్ చేసేంత బంధం దానికి లేదు" అని పేర్కొన్నారు. పాకిస్థాన్ ఐఎస్ఐ కోసం పనిచేస్తున్న కొందరు తాలిబన్లు దీనిలో ఉంటే ఉండొచ్చని పేర్కొన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో పాకిస్థాన్ పూర్తిగా ద్వంద్వ వైఖరిని అవలంభించిందని పార్థసారధి అభిప్రాయపడ్డారు. "మొదట తాము కచ్చితంగా వ్యవహరిస్తామని పాక్ తెలిపిందని.. కానీ, ఆ తర్వాత మాట తప్పిందని పేర్కొన్నారు. హైజాక్ జరిగిన కొన్నాళ్ల తర్వాత నేను మా అధికారిని కాందహార్ పంపించాలని భావించాను. కానీ, పాక్ అప్పటికే అన్నిరకాల గేమ్స్ మొదలుపెట్టింది. వాస్తవానికి విమానం లాహోర్ వైపు వస్తుంటే.. అది ల్యాండ్ అయిందని తెలిసి అక్కడికి వెళ్లేందుకు నేను సిద్ధమయ్యాను. నాకు హెలికాప్టర్ కూడా కేటాయించారు. అందులో నేను బయల్దేరి సగం దూరం వెళ్లాక.. అప్పటికే విమానం టేకాఫ్ అయినట్లు తెలిపారు. హైజాకర్లతో ఐఎస్ఐకు అత్యంత సన్నిహిత సంబంధాలున్నాయి. ఈ వ్యవహారం మొత్తంలో వారితో ఆ సంస్థ అంటకాగింది" అని పేర్కొన్నారు. ఈ వెబ్సిరీస్లో ఐసీ814 హైజాక్ వ్యవహారంలో పాక్ నిఘా సంస్థకు క్లీన్ చిట్ ఇచ్చారన్న విమర్శలు తీవ్రస్థాయిలో వచ్చాయి. అంతేకాదు.. ఈ మొత్తం వ్యవహారాన్ని అఫ్గానిస్థాన్, అలై?దా మెడకు చుట్టే యత్నం జరిగిందన్న వాదన ఉంది.

# హసీనాకు బంగ్లా చీఫ్ స్ట్రాంగ్ వార్నింగ్



ఢాకా: బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా రాజకీయ వ్యాఖ్యలు చేయడంపై ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వ అధినేత మహ్మద్ యూనస్ స్పందించారు. బంగ్లాదేశ్ ఆమెను అప్పగించాలని ఇండియాను కోరే వరకు ఆమె మౌనంగా ఉండాలని కోరారు. ఇది బంగ్లాకు, భారత్కి మంచిదని చెప్పారు. భారత్తో బంగ్లా బలమైన సంబంధాలకు విలువనిస్తుండగా, " అవామీ లీగ్ మినహా ఇతర రాజకీయ పార్టీలను ఇస్లామిక్గా చిత్రీకరించి, షేక్ హసీనా లేకుండా బంగ్లాదేశ్ ఆఫ్ఘనిస్తాన్గా మారుతుందనే కథనాన్ని విడిచి న్యూఢిల్లీ ముందుకు సాగాలి" యూనస్ అన్నారు. భారత్లో కూడా ఆమె వైఖరితో ఎవరూ సుఖంగా లేరని, ఎందుకు ఆమెని తిరిగి తమకు అప్పగించాలని మేము కోరుతామని అతను చెప్పాడు. ఆమె మౌనంగా ఉంటే మేము, మా ప్రజలు ఆమెని మరిచిపోయేవాళ్లం. ఆమె తన సొంత ప్రపంచంలో ఉండేదాన్ని కూడా మరిచిపోయేవారు అని ఆయన అన్నారు. కానీ ఆమె భారతదేశంలో కూర్చొని మాట్లాడటం, ఎవరికీ ఇష్టం లేదు అని చెప్పారు. బంగ్లాదేశ్లో రిజర్వేషన్ కోటాకు వ్యతిరేకంగా సాగిన హింసాత్మక ఆందోళన నేపథ్యంలో ఆగస్టు 05న ప్రధాని పదవికి రాజీనామా చేసి, భారత్ పారిపోయారు. ప్రస్తుతం ఆమెకు భారత్ రాజకీయ ఆశ్రయం కల్పించింది. ఇదిలా ఉంటే, ఆమె బంగ్లా వదిలేసిన తర్వాత అక్కడ ఆమె పార్టీ అవామీ లీగ్ నేతలు, కార్యకర్తల హత్యలు చోటు చేసుకున్నాయి. దీంతో పాటు ఆమెపై బంగ్లాదేశ్లో ఉగ్రవాద, విధ్వంస నేరాలు, హత్య నేరాల కింద పదుల సంఖ్యలో కేసులు నమోదయ్యాయి. ఆమెపై విచారణ సాగుతుందని యూనస్ ఇటీవల స్పష్టం చేశారు. "ఆమె మౌనంగా ఉండాలని మేము గట్టిగా చెబుతున్నాము. ఇది మా ఫ్రెండ్లీ రిక్వెస్ట్. ఆమెకి అక్కడ(భారత్)లో ఆశ్రయం కల్పించబడింది. ఆమె అక్కడ నుంచి ప్రచారం చేస్తోంది. ఆమె సాధారణ స్థితిలో అక్కడికి వెళ్లింది కాదు. ప్రజల ఆగ్రహం తిరుగుబాటుతో ఆమె పారిపోయింది" అని చెప్పారు. బంగ్లాదేశ్ దురాగతాలకు వ్యతిరేకంగా బంగ్లాదేశ్ ప్రజలకు న్యాయం జరిగేలా తాత్కాలిక ప్రభుత్వం కట్టుబడి ఉందని, న్యాయం జరగాలంటే ఆమెను తిరిగి దేశానికి తీసుకురావాలని యూనస్ పేర్కొన్నారు.

# కొంతమంది పోలీసులే అవినీతికి పాల్పడుతున్నారు

- కొంతమంది పోలీసులు నేరాల్లో భాగమయ్యారు
- మరికొంత మంది రాజకీయాలు చేస్తున్నారు
- పోలీసు వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారు
- బెంగాల్ గవర్నర్ ఆనంద బోస్ ఆరోపణ

కోల్ కతా: పశ్చిమ బెంగాల్ పోలీసులే లక్ష్యంగా గవర్నర్ సి.వి.ఆనంద బోస్ తీవ్ర విమర్శలు చేశారు. పోలీసుల్లో కొంతమంది నేరాల్లో భాగమయ్యారని, అవినీతికి పాల్పడుతున్నారని, రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్కతా హత్యాచార కేసు దర్యాప్తులో పోలీసులు అక్రమాలకు పాల్పడ్డారంటూ బాధితురాలి తల్లిదండ్రులు ఆరోపణలు చేసిన వేళ.. గవర్నర్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. "బాధితురాలి తల్లిదండ్రులు నాతో కొన్ని విషయాలు చెప్పారు. అవి చాలా హృదయ విదారకంగా ఉన్నాయి. వారు లిఖితపూర్వకంగా ఇచ్చిన వివరాలను హోంమంత్రి దృష్టికి తీసుకెళ్లాను. రెండు రోజుల్లో చర్యలు ఉంటాయి. బాధితురాలి తల్లిదండ్రులు సహా సమాజమంతా న్యాయం కోరుతోంది. బెంగాల్లో పాలనాయంత్రాంగం తప్పుదోవపట్టింది. ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అక్రమార్కులను శిక్షించాలి. చట్టం ఉన్నప్పటికీ.. అది సక్రమంగా అమలు కావడం లేదు. కొంతమంది తప్పించుకు తిరుగుతున్నారు. పోలీసు వ్యవస్థలో కొంతమంది భ్రష్టుపట్టిపోయారు" అని గవర్నర్ ఆనంద బోస్ మీడియాతో వ్యాఖ్యానించారు.

కేసును తప్పుదోవ పట్టించేందుకు పోలీసులు యత్నించారని, హడావుడిగా తమ కుమార్తె దహన సంస్కారాలు పూర్తి చేయించారని అంతకుముందు బాధితురాలి తల్లిదండ్రులు తెలిపిన విషయం తెలిసిందే. తమకు లంచం కూడా ఇవ్వజూపారని ఆరోపించారు. ఈ కేసుపై తొలుత కోల్కతా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అయితే, వారు వ్యవహరించిన తీరుపై పెద్దఎత్తున విమర్శలు వ్యక్తమయ్యాయి. దీంతో కేసును కోల్కతా హైకోర్టు సీబీఐకి అప్పగించింది. ప్రస్తుతం ముమ్మర దర్యాప్తు సాగుతోంది.



# బీజేపీలో చేరిన క్రికెటర్ రవీంద్ర జడేజా



ఢిల్లీ: టీమ్ ఇండియా ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా నూతన అధ్యాయాన్ని ప్రారంభించారు. పాలిటిక్స్లోకి ఎంట్రీ ఇచ్చి తాజాగా బీజేపీలో చేరారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న ఫొటోలను ఆయన భార్య రివాబా జడేజా సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఇటీవల బీజేపీ సభ్యత్వ డ్రైవ్ ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే జడేజా మెంబర్ షిప్ పొందారు. కాగా, రివాబా జడేజా భార్య రివాబా సైతం 2019 నుంచి కాషాయ పార్టీలోనే ఉన్నారు. అంతేగాక గుజరాత్లోని నార్త్ జామ్నగర్ స్థానం నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే జడేజా తన భార్యతో కలిసి తరచూ ప్రచారం చేస్తూ రోడ్షోల్లో పాల్గొనేవారు. కానీ ఇప్పుడు అధికారికంగా బీజేపీలో జాయిన్ అయ్యారు. రవీంద్ర జడేజా ఇప్పటివరకు 72 టెస్టుల్లో 3,036 పరుగులు, 294 వికెట్లు సాధించాడు. వన్డేల్లో 197 మ్యాచ్లు ఆడి, 2,756 పరుగులు, 220 వికెట్లు తీశారు. టీ20ల్లో అతను 74 మ్యాచ్లలో 515 పరుగులు, 54 వికెట్లు పడగొట్టారు. టీ20 ప్రపంచకప్లో భారత్ విజయం సాధించిన తర్వాత జడేజా ఈ ఫార్మాట్ నుంచి తప్పుకున్నారు.

# అగ్నివీర్ సైనికులకు కేంద్రం శుభవార్త



ఢిల్లీ: కొన్ని నెలల క్రితం జరిగిన సార్వత్రిక ఎన్నికల వేళ ఉత్తరాదిన చర్చకు వచ్చిన ప్రధానాంశాల్లో అగ్నిపథ్ స్కీమ్ ఒకటి. త్రివిధ దళాల్లో నియామకాలకు సంబంధించి మోదీ సర్కారు తీసుకొచ్చిన ఈ స్కీమ్పై అప్పట్లో పెద్దఎత్తున నిరసనలు వ్యక్తమయ్యాయి. కేంద్రంలో అధికార కూటమిలో భాగమైన జేడీయూ..'అగ్నిపథ్'ను సమీక్షించాలని డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే.

- అగ్నిపథ్ లో మార్పుల దిశగా కేంద్రం యోచన
- 2022 జూన్ లో అగ్నిపథ్ పథకాన్నిప్రారంభించిన కేంద్రం
- మార్పులపై కసరత్తు
- కొత్త ప్రతిపాదనలు కేంద్రానికి పంపిన సైన్యం

స్వపక్షం డిమాండ్లు, విపక్షం విమర్శల వేళ.. ఆ పథకంలో మార్పులు చేసే దిశగా కేంద్రం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. రక్షణశాఖ వర్గాలను ఉటంకిస్తూ జాతీయమీడియా వెల్లడించింది. అగ్నిపథ్ ప్రస్తుత నిబంధనల ప్రకారం.. అగ్నివీరులుగా విధులు నిర్వర్తిస్తున్నవారు నాలుగేళ్ల తర్వాత విధుల నుంచి వైదొలగాల్సి ఉంటుంది. వారిలో 25 శాతం మందిని మాత్రమే రెగ్యులర్ సర్వీసుల్లోకి తీసుకుంటారు. అయితే ఇప్పుడు ఆ సంఖ్యను పెంచేదిశగా చర్చలు జరుగుతున్నాయని రక్షణశాఖకు చెందిన సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు. నాలుగు సంవత్సరాల తర్వాత 50 శాతం మంది అగ్నివీరులను కొనసాగించాలని, వయోపరిమితిని 23 ఏళ్లకు పెంచాలని సైన్యం సిఫార్సు చేసిందని పేర్కొన్నారు. అలాగే జీతభత్యాల్లో మార్పులు చేయొచ్చని తెలుస్తోంది. ఈ పథకంలో మార్పులకు సంబంధించి ఆర్మీ ఇప్పటికే పలు ప్రతిపాదనలు కేంద్రానికి సమర్పించింది. సైన్యంలో అంతర్గతంగా సర్వేలను నిర్వహించి వీటిని రూపొందించింది. "అగ్నివీర్లుగా నియమించినవారిలో కేవలం 25శాతం మందినే తిరిగి విధుల్లో కొనసాగించడం వల్ల సైనిక బలం తగ్గే అవకాశం ఉంటుంది. దీనిని నివారించడానికి మరి కొంతమందిని కూడా తిరిగి సర్వీస్లో చేర్చుకోవాలి. ఎంతో శ్రమపడి సైనికులకు శిక్షణ ఇచ్చినప్పుడు వారి సేవలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలి"అని గతంలో నేవీవిశ్రాంత అధికారి కేబీ సింగ్ అన్నారు. త్రివిధ దళాల్లో నియామకాలకు సంబంధించి జూన్ 2022లో అగ్నిపథ్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. పథకంపై విపక్షాలు తీవ్రస్థాయిలో మండిపడ్డాయి. తద్వారా శిక్షణ పొందిన సిబ్బంది తమ బృందంలో చేరతారని బీఎస్ఎఫ్ చీఫ్ డైరెక్టర్ జనరల్ నితిన్ అగర్వాల్ పేర్కొన్నారు. వారికోసం 10శాతం రిజర్వేషన్ కల్పించనున్నామని తెలిపారు. తర్వాత పలు రాష్ట్రాలు కూడా వారి సేవలు వినియోగించే దిశగా ప్రకటనలు చేశాయి.



# వరద ప్రభావిత ప్రాంతాలలో రవాణా మంత్రి పర్యటన

● మెడికల్ క్యాంపుల ద్వారా బాధితులు వైద్య సేవలపై ఆరా - ● బాధితులకు బట్టలు, ఆహరం పంపిణీ చేసిన మంత్రి రాముడు టీమ్

**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి:** వరద బాధితులకు తమ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని, శిబిరాలు ఏర్పాటు చేసి వృద్దులకు , గర్భిణీలకు మూడు పూటల ఆహారం , అవసరమైన మందులు అందిస్తున్నామని మంత్రి రాం్రప్రసాద్ రెడ్డి తెలిపారు. విజయవాడ తూర్పుకృష్ణలంక 17 వార్డులో మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మేల్యే కావ్య కృష్ణారెడ్డి పర్యటించారు. వైద్య శిబిరం ద్వారా 67 రకాల మందులు ప్రజలకు అందుబాటులో ఉంచామని , ఒక డాక్టర్ , 2 సూపర్వైజర్, ఆశ వర్కర్లు సచివాలయం సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. శిబిరంలో అందుతున్న సేవల పట్ల అక్కడ ఉన్న వృద్దురాలిని పలకరించి మంత్రి అరా తీశారు. 17 వ వార్డులో జరుగుతున్న పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. పారిశుధ్య పనుల పట్ల అధికారులకు సూచనలు చేసారు.
మున్సిపల్ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన శిరంలో మంత్రి వస్త్రాలను పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ రాయి రంగమ్మ, అధికార్లు పాల్గొన్నారు.

# ఖబడ్దార్ రోజా...! నీది నోరా తాటిమట్టా

● వరదలు వస్తే గొడుగులు పట్టుకుని రీల్స్ చేయడం కాదు ● కారు కూతలు కూస్తే సహించేది లేదు.. నీ దందాలు అన్నీ బయటకు వస్తున్నాయి ● నీ దోపిడీకి ప్రజల ప్రాణాలే పోయాయి ● దోచుకుని చెన్నైలో కులుకుతూ.. సిగ్గులేకుండా మాట్లాడుతావా ● వరద బాధితులకు ఒక్క బిస్కెట్ ప్యాకెట్ ఇవ్వకుండా చంద్రబాబు, లోకేష్ లపై విమర్శలు చేస్తావా?
● పిచ్చి పిచ్చి ప్రేలాపనలు పేలితే ప్రజలే తరిమి తరిమి కొడతారు మిమ్మల్ని- ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ



**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి:** కనీసం ప్రతిపక్ష హోదాకూడా దక్కించుకోని దిక్కుమాలిన రాచపీనుగుల పార్టీ వైసీపీ అని.. వరదల్లో ప్రజలు అల్లాడుతుంటే బురద రాజకీయాలు చేస్తున్నారని. ఇదే వైసీపీ సంస్కృతి, జగన్ మోహన్ రెడ్డి తీరని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మండిపడ్డారు.గురువారం మంగళగిరి టీడీ కేంద్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.విజయవాడ ఎందుకు మునిగిపోయిందో కూడా తెలియకండా ఏదోకటి మాట్లాడి జగన్ లండన్ ఫ్లైట్ ఎక్కేయాలని చూడటం ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు.. జగన్ కలుపు మొక్కల్లో ముఖ్యంగా రోజా సిగ్గు ఎగ్గులేకుండా చెన్నైలో కూర్చుకుని మాట్లుతున్నారని, చంద్రబాబు లోకేష్ ల గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతుందన్నారు.. నగరిని వదిలి యూరప్ , చెన్నైలలో ఎంజాయ్ చేస్తూ... అసలు కళ్లుండి మాట్లాడుతుందో, మతి పోయి మాట్లాడుతుందో అర్థం కావడంలేదన్నారు. కంటిమీద కునుకులేకుండా అహర్నిశలు కష్టపడుతూ.. ప్రజలకు ఆహారం అందించడంతో పాటు అందరికి భరోసా ఇస్తూ.. చిన్నపిల్లలు, గర్భిణీలు, పెద్దలను కాపాడుతూ.. పునరావాస కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తూ.. అధికారులను అప్రమత్తం చేస్తూ... నారాలోకేశ్, చంద్రబాబులు కష్టపడుతుంటే.. రోజాకు కళ్లకు కనిపించడం లేదా రోజా.. సిగ్గులేకుండా శవరాజకీయాలు చేస్తారా? వరదల్లో మునిగిన ప్రజలే మిమ్మల్ని చీకొట్టినా బుద్ది రావడం లేదా అని ప్రశ్నించారు. ఏపీఐఐసీ చైర్మన్ గా ఉంటూ.. కృష్ణపట్నం భూముల్లో రెండువేలకు పైగా లావాదేవీలు జరిగితే నువ్వు ఎంత వాటా తీసుకున్నావో ప్రజలందరికి తెలుసని, ఏపీ టూరిజం మినిస్టర్ గా నువ్వు ఎన్ని దందాలు చేశావో ప్రజలందరికి తెలుసన్నారు. సీఎంఓలో ఒక ప్రముఖ అధికారి మేనల్లుడిని హక్కున చేర్చుకుని అర్హత లేకపోయిన అర్టీసీలో పనిచేసే వ్యక్తిని రాయలసీమ డివిజనల్ మేనేజర్ గా చేసి అతని ద్వారా తిరుమలలో ఎన్ని దందాలు చేశావో అందరికి తెలుసన్నారు.. జగన్ మోహన్ రెడ్డి ఇంటికి కూతవేటు దూరంలో ఎన్ని ఎకరాలు కబ్జా చేశారో.. ఆ కబ్జా చేసిన వ్యక్తి మీ రెడ్డి పేరు కూడా మాకు తెలుసన్నారు... అతను మీకోసం గెస్ట్ హౌస్ లు కడుతున్న విషయం కూడా మాకు తెలియందేమీ కాదన్నారు..ఏ కాంట్రాక్టరైనా సరే మీకు కప్పం కట్టాల్సిందే ఆ కప్పం కట్టలేక ఒక వ్యక్తి హార్టటాక్ తో మృతి చెందాడని ఆరోపించారు.. మీకు లంచాలు కట్టలేక గుండెపోటులతో మృతి చెందిన లిస్ట్ కూడా మా దగ్గర ఉందన్నారు..అనధికారికంగా టోల్ గేట్లు నడిపి నగరి నియోజకవర్గ ప్రజల నడ్డి విరిచేసిన హీన చరిత్ర నీది అని ఆరోపించారు. అంతే కాకుండా ఒక మహిళను మున్సిపల్ చైర్మన్ చేస్తానని చెప్పి డబ్బులు దండుకుని ఆమెను మానసికంగా హింసించిన నువ్వు నారా లోకేష్ గురించి సిగ్గులేకుండా మాట్లాడుతున్నావా అని ప్రశ్నించారు. బుడమేరుకు గండ్లు పడటానికి కారణం మీరేనని ఆరోపించారు. ముందు లండన్ లో మీ నాయకుడు ఆస్తుల సంగతి ఏంటో బయట పెట్టాలని డిమాండ్ చేశారు... పిచ్చి పిచ్చి ప్రేలాపనలు పేలితే ప్రజలే తరిమి తరిమి కొడతారన్నారు. వరద బాధితులకు ఒక్క బిస్కేట్ ప్యాకేట్ ఇవ్వలేని మీరు సిగ్గులేకుండా మాట్లడుతున్నారని ఎద్దేవా చేశారు.

# చిల్లర రాజకీయాలు చేయొద్దు

● మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి:** చిల్లర రాజకీయాలు చేయడం, శవరాజకీయాలు చేయడంలో దేశంలోనే ముందుంటావంటూ ఏపీ వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జగన్ ని ఉద్దేశిస్తూ ట్వీట్ చేశారు. ఒక పక్క వరద ముంపులో ఇబ్బందులు పడుతున్న ప్రజలను కాపాడేందుకు ప్రభుత్వ యంత్రాంగం, ప్రజలు నిర్విరామంగా పని చేస్తుంటే బుడమేరు గేట్లు, బుడమేరు నది అంటూ అర్థం పర్థం లేని రాజకీయ విమర్శలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నావంటూ మండిపడ్డారు. జీవితంలో ఎప్పుడైనా ప్రజల మధ్యకు వచ్చి సహాయం చేసిన చరిత్ర ఉందా..? అంటూ

# నిత్యావసర వస్తువుల పంపిణీ

● మంత్రులు నారాయణ, సవిత వెల్లడి ● 54 డివిజన్ లో పారిశుద్ధ్య పనులు పర్యవేక్షించిన మంత్రులు
● వించిపేట ఉర్దూ పాఠశాలను శుభ్రం చేసిన నారాయణ, సవిత



**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి:** వరద బాధితులకు శుక్రవారం నుంచి నిత్యావసర వస్తువులు పంపిణీ చేయనున్నట్లు మంత్రులు నారాయణ, సవిత వెల్లడించారు. గురువారం 54 డివిజన్ గాంధీ బొమ్మ సెంటర్, వించి పేట, ఈఫెన్ వారి స్ట్రీట్ లో పర్యటించారు. ముందుగా వించిపేటలో ఉన్న ఉర్దూ ప్రాథమిక పాఠశాలను అక్కడి వైద్య శిబిరాన్ని మంత్రులు సందర్శించారు. అనంతరం గాంధీ బొమ్మ సెంటర్, ఈఫెన్ వారి స్ట్రీట్ లో చేపట్టి పారిశుద్ధ్యం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రులు నారాయణ, సవిత మాట్లాడారు. విజయవాడలో 200 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా కృష్ణానది వరదలచొచ్చాయని మంత్రి నారాయణ తెలిపారు. భారీ వరదల కారణంగా చాలా చోట్ల బోట్లు, ట్రాకర్లు కూడా బోల్తాపడిన ఘటనలు న్నాయన్నారు. సీఎం చంద్రబాబునాయుడు రేయింబవళ్లు కలెక్టరేట్ ఉంటూ వరద సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారన్నారు. స్వయంగా ఆయన నగరంలో పర్యటిస్తున్నారన్నారు. వరద బాధితులకు సహాయక చర్యలు అందేలా మంత్రులందరినీ వరద ప్రాంతాల్లో పర్యటించాలని ఆదేశించారన్నారు. ప్రస్తుతం 80 శాతం ప్రాంతాల్లో వరద ముంపు నుంచి బయటపడ్డాయన్నారు. మరో 20 శాతం ప్రాంతాల్లో నీరు ఇంకా ఉందని, రేపో మాపో ఆ ప్రాంతాలు కూడా ముంపు నుంచి బయటపడతాయన్నారు. వరద నీరు తగ్గినా ఇప్పటికీ వరద బాధితులకు పాలు, పండ్లు, ఆహార పొట్లాలు, నీరు అందిస్తున్నామన్నారు. బుధవారం ఒక్కరోజే వరద ప్రాంతాల్లో 26 లక్షల వాటర్ బాటిళ్లు, 10 లక్షల బిస్కట్ ప్యాకెట్లు, 8 లక్షల పాల ప్యాకెట్లు సరఫరా చేశామన్నారు. అదే స్థాయిలో గురువారం పంపిణీ చేశామన్నారు. వరద కష్టాల నుంచి ప్రజలు గట్టెక్కే వరకు ఈ సరఫరా కొనసాగిస్తామన్నారు. శు క్రవారం నుంచి బియ్యం సహా పలు నిత్యావసరలు సరకులు పంపిణీ చేయనున్నట్లు నారాయణ తెలిపారు.

**10 వేల మందితో పారిశుద్ధ్య పనులు : మంత్రి సవిత** విజయవాడ ముంపు ప్రాంతాల్లో వరద తగ్గుముఖం పట్టడంతో, పారిశుధ్యం మెరుగుకోసం ఇతర జిల్లాలకు చెందిన 10 వేల మంది పారిశుధ్య కార్మికులను వినియోగిస్తున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఇతర మున్సిపాల్టీలకు చెందిన కమిషనర్లకు కూడా డివిజన్ల వారీగా బాధ్యతలు అప్పగించారన్నారు. రాత్రి పగలు తేడాలేకుండా ప్రజలందరికీ అన్ని సౌకర్యాలూ అందిస్తున్నామన్నారు. ప్రతి సచివాయం పరిధిలోనూ మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఇతర జిల్లాలకు చెందిన మున్సిపల్ కమిషనర్లను నియమించి, పారిశుధ్య పనులు చేపట్టామన్నారు. గాంధీ బొమ్మ సెంటర్ రోడ్డు నిర్మాణానికి గత పాలనలో అయిదు పర్యాయాలు శంకుస్థాపన చేసి కూడా పట్టించుకోవడం మానేశారని మండిపడ్డారు.

**స్కూల్ ను శుభ్రం చేసిన మంత్రులు** వించి పేటలో ఉన్న ఉర్దూ ప్రాథమిక పాఠశాల ఆవరణను మంత్రులు నారాయణ, సవిత ఫైర్ ఇంజన్ పైప్ తో శు భ్రం చేశారు. అక్కడి నుంచి గాంధీబొమ్మ సెంటర్, ఈఫెన్ వారి స్ట్రీట్ లో పారిశుధ్య పనులు పర్యవేక్షించారు. ఈఫెన్ వారి స్ట్రీట్ లో ఇళ్లకు వెళ్లి అక్కడి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి సవిత.. అదే వీధిలో చీపురుతో శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వరద బాధితులకు ఐఎంఏ ఏపీ శాఖ రూ.25 లక్షలు సాయం

**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి:** విజయవాడను ముంచెత్తిన వరదల్లో ఇబ్బందులు పడుతున్న ప్రజల కోసం ఐఎంఏ అసోసియేషన్ వైద్యులు రూ.25లక్షల చెక్కును సీఎం చంద్రబాబు నాయుడుకు అందించారు. ఐఎంఏ ఆధ్వర్యంలో జరుగుతున్న వరద సహాయక చర్యలను సీఎంకి వివరించారు. ఇప్పటికే దానికి తగిన ప్రణాళికను సీఎంకి వివరించారు. ఇలాంటి విపత్తుల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఐఎంఏ వంటి సంస్థలు కలిసి ప్రజలను ఆదుకోవాలని సూచించారు.

## వరదల్లో చనిపోయిన పి.చంద్రశేఖర్ కుటుంబానికి మంత్రి అండ



**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి:** కృష్ణలంక ( ఎా ం త ం ల ో ని భ్రమరాంబపురానికి చెందిన పి.చంద్రశేఖర్ బుడమేరు వాగులో కొట్టుకుపోయి చనిపోయిన పి.చంద్రశేఖర్ కుటుంబాన్ని రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి గురువారం పరామర్శించారు. ఎంబిఎ చదువుకున్న చంద్రశేఖర్ తన డెయిరీ ఫారంలో పనిచేస్తున్న ఇద్దరు వ్యక్తులను వరదల నుంచి కాపాడి ప్రమాదవశాత్తు తను వాగులో కొట్టుకుపోయి మరణించారన్నారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి పార్ధసారధి ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులను ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. ప్రభుత్వ పరంగా అందాల్సిన సహాయం అందుతుందని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. చంద్రశేఖర్ డెయిరీ ఫారంలోని 40 ఆవులు, గేదెలు ఈ వరదలో కొట్టుకు పోయాయన్నారు. కృష్ణ లంకలోని రామాదేవి నగర్ కట్ట వద్ద వరద బాధితులకు ఆహారం, మంచి నీరు, పాలు పంపిణీ చేసినట్లు చెప్పారు. మంత్రి పార్థసారధి వెంట చింతలపూడి మాజీ శాసన సభ్యులు గంటా మురళి తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యాలయంపై దాడి కేసులో వైసీపీ నేతల అరెస్టులు

● మాజీ ఎంపీ నందిగం సురేష్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డిల అరెస్టు ●పరారీలో దేవినేని అవినాష్, జోగి రమేష్, తలశిల రఘురామ్



**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి:** వరదలోనూ వైసీపీ నేతల కొనసాగుతోంది. పోలీసులు వెంటాడి మరీ వీరిని అరెస్టు చేస్తున్నారు. ఎక్కడ దాక్కున్నా, వారి టెలిఫోన్ల కాల్స్, ఇతర అనుచరుల ద్వారా సమాచారాన్ని సేకరించి అరెస్టులు చేస్తున్నారు. గురువారం హైదరాబాద్ లో దాక్కున్న మాజీ ఎంపీ నందిగం సురేష్ ని అరెస్టు చేసి మంగళగిరి తీసుకువచ్చారు. ఈ ఘటన నుంచి వైసీపీ నాయకులు తేరుకోక మునుపే గుంటూరు నేత, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డిని పోలీసులు అరెస్టు చేయడంతో అటువైసీపీ నాయకులు ఇటు ప్రజలు కూడా విభ్రాంతికి గురయ్యారు. వరద సహాయక చర్యల్లో నిముషం సమయం లేకుండా పని చేస్తున్న సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఆయన కుమారుడు లోకేష్ లు వీరి అరెస్టు పట్ల ఎలా ప్రత్యేక సమయాన్ని కేటాయించారని ఆశ్చర్య పోతున్నారు. పార్టీ కార్యాలయంపై దాడికి దిగిన కేసులో వీరి నిందితులు కావడంతోపాటు నారా చంద్రబాబు నాయుడి కుటుంబాన్ని కూడా వ్యక్తిగతంగా వీరు విమర్శించిన సందర్భాలు లేకపోలేదు. దీంతో వీరి అరెస్టుపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఇదే కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ మంత్రి జోగి రమేష్, వైసీపీ నాయకుడు దేవినేని అవినాశ్ తదితరులు అజ్ఞాతంలోకి వెళ్ళిపోయారు. అమరావతిలోని టీడీపీ ప్రధాన కార్యాలయంపై వైసీపీ నాయకులు, ఆ పార్టీ కార్యకర్తలు దాడి చేయడంతో కేసు నమోదు అయ్యింది. ఇదే కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని బాపట్ల ఎంపీ నందిగం సురేష్, మాజీ ఎంపీ జోగి రమేష్, వైసీపీ నాయకులు దేవినేని అవినాశ్, తలశిల రఘురాం, అప్పిరెడ్డి తదితరులు ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఈ కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది. హైకోర్టులో ఎదురు దెబ్బ తగలడంతో వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేష్ తో పాటు అందరూ అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. మాజీ ఎంపీ నందిగం సురేష్ కోసం ఆయన ఇంటి దగ్గర గాలించినా ఆయన ఆచూకి చిక్కలేదు. మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసిన నందిగం సురేష్ హైదరాబాదులో తలదాచుకున్నాడు అని పక్కా సమాచారం అందడంతో పోలీసులు అక్కడికి వెళ్లి ఆయన్ను అరెస్టు చేశారు. మాజీ ఎంపీ నందిగం సురేష్ ని మంగళగిరి పోలీస్ స్టేషన్ తరలించి అక్కడ విచారిస్తున్నారు. విజయవాడ డిప్యూటీ మేయర్ శైలజ భర్త శ్రీనివాస్ రెడ్డిని కూడా పోలీసుల అరెస్టు చేసి విచారణ చేస్తున్నారు. వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేష్ అరెస్టు కావడంతో మాజీమంత్రి జోగి రమేష్, దేవినేని అవినాశ్ తదితరులు మమ్మల్ని కూడా అరెస్టు చేస్తారు అనే భయంతో వాళ్లు కూడా అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. పోలీసులు విజయవాడ వరద సహాయక చర్యల్లో బిజీబిజీగా ఉన్నారని, మమ్మల్ని వదిలేస్తారులే అనుకున్న వైసీపీ నాయకులకి అదే పోలీసులు చుక్కలు చూపిస్తున్నారు. నందిగం సురేష్ అరెస్టు కావడంతో మిగిలిన వైసీపీ నాయకులకు దడ మొదలైయ్యింది. టీడీపీ ప్రధాన కార్యాలయంపై దాడి జరిగిన కేసులో అక్కడ ఏర్పాటు చేసిన సీసీటీవీ క్లిప్పింగ్స్ ఆధారంగా పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

# 32 మరణాలకు ప్రభుత్వమే కారణం



**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి:** ఏపీలోని విజయనగరానికి ఓవైపు కృష్ణానది వరదలు, మరోవైపు బుడమేరు వరదలు ముంచెత్తుతున్న నేపథ్యంలో అమరావతి రాజధాని భద్రతపై వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి సందేహాలు వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్ లో ఓ పోస్టు పెట్టారు. విజయవాడలో తాజా పరిస్థితుల నేపథ్యంలో అమరావతి రాజధాని భద్రత ప్రశ్నార్థకంగా మారిందంటూ సాయిరెడ్డి పెట్టిన పోస్టు ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది.

# ప్రకాశం బ్యారేజీకి రిపేర్లు



**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి:** కృష్ణానది ఉధృతి తగ్గటంతో ప్రకాశం బ్యారేజీలో దెబ్బతిన్న గేట్లకు అధికారులు గురువారం మరమ్మతులు చేపట్టారు. నిపుణుల పర్యవేక్షణలో మరమ్మతు పనులు కొనసాగుతున్నాయి. ప్రకాశం బ్యారేజీ 67, 69 నెంబర్ గేట్లకు రిపేరు పనులు సాగుతున్నాయి. బ్యారేజ్ 69వ గేటు వద్ద పడవ ఢీకొని కౌంటర్ వెయిట్ దెబ్బతిన్న విషయం తెలిసిందే. నిపుణులు కన్నయ్యానాయుడు పర్యవేక్షణలో పనులు జరుగుతున్నాయి. చీఫ్ ఇంజినీర్ తోట రత్నకుమార్ ఈ పనులు పర్యవేక్షిస్తున్నారు. సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్, డ్యామ్ సేఫ్టీ చీఫ్ ఇంజినీర్ రత్నకుమార్ ఉన్నారు. ఇరిగేషన్ శాఖ అడ్వయిజర్ కె.వి.కృష్ణారావు కూడా మరమ్మతు పనులు పర్యవేక్షిస్తున్నారు. విజయవాడ సీతానగరం పీడబ్ల్యూ వర్క్‌షాప్ రిటైర్డ్ ఇంజినీర్ కె.వి.కృష్ణారావు పర్యవేక్షణలో పనులు సాగుతున్నాయి. సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ ఈఈ ఇంజినీర్ విజయసారథి మరమ్మతు పనులను పర్యవేక్షిస్తున్నారు.

**బోట్ల దెబ్బకు కౌంటర్ వెయిట్ లు ధమాల్** అనూహ్యంగా .. రెండు రోజు కిందట కృష్ణా నదికి ఎగువ నుంచి వస్తున్న వరద ఉధృతికి కొట్టుకొచ్చిన నాలుగు బోట్ల కారణంగా ప్రకాశం బ్యారేజీ గేట్లకు అనుబంధంగా ఉండే కౌంటర్ వెయింట్లు దెబ్బతిన్నాయి. 64వ నంబరు గేటు వద్ద ఉండే వెయిట్ దెబ్బతింది.. పూర్తిగా మధ్యకు విరిగిపోయింది. కాంక్రీట్ సిమెంట్ దిమ్మకు లోపల ఉండే ఇనుప చువ్వలు బయటకు వచ్చేశాయి. ఈనెల 2న కృష్ణా నదికి రికార్డు స్థాయిలో వరద పోటెత్తిన విషయం తెలిసిందే. ఎగువన భవానీపురం, గొల్లపూడి, ఇబ్రహీంపట్నం ప్రాంతాల్లో మత్స్యకారులు వేటకు వెళ్లి బోట్లకు లంగరేశారు. వరద ఉధృతికి వీటిలో 4 బోట్లు కొట్టుకొచ్చాయి. ఇందులో ఒక బోటు 69వ గేటు వద్ద ఉన్న కౌంటర్ వెయిట్‌ను ఢీ కొట్టడంతో విరిగిపోయి ఇరుక్కుపోయింది. ఈ బోటును ఢీ కొని మరో రెండు బోట్లు ఆగిపోయాయి. మరో బోటు 64వ నంబరు ఖానా వద్ద కౌంటర్ వెయిట్‌ను ఢీ కొట్టడంతో స్వల్పంగా దెబ్బతింది. ఈ బోటూ ఇక్కడ ఇరుక్కుపోయింది.

**రంగంలోకి స్పెషలిస్టు కన్నయ్య నాయుడు** విషయం తెలిసిన ప్రభుత్వం%% జలవనరుల శాఖ సలహాదారు, గేట్ల నిపుణుడు కన్నయ్యనాయుడి పిలుపించగా.. అదే రోజు రాత్రి ఆయన హుటాహుటిన బ్యారేజీ వద్దకు చేరుకుని విరిగిన గేట్లను పరిశీలించారు. ఈ రెండు చోట్ల గేట్లకు నష్టంలేదని కూడా నిర్ధారించారు. గేట్లు విరిగి రోజే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం సాయంత్రానికి ప్రకాశం బ్యారేజీ వద్దకు వచ్చారు. బ్యారేజీకి ఈ వైపు నుంచి ఆ వైపు మొత్తం నడుచుకుంటూ వెళ్లి ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లోను పరిశీలించారు. 64, 69వ ఖానాల వద్ద దెబ్బతిన్న కౌంటర్ వెయిట్లను చూశారు. ఆపై అధికారులతో సీఎం చంద్రబాబు చర్చలు జరిపారు.

# వరద బాధితులకు రాజమండ్రి సెంట్రల్ జైల్ ఖైదీల బాసట



**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి:** విజయవాడ వరద బాధితులను ఆదుకోవడానికి రాజమండ్రి సెంట్రల్ జైలు ఖైదీలు తాము సైతం అంటూ పెద్దమనసుతో సాయానికి ముందడుగు వేశారు. జైలు పర్యవేక్షణాధికారి ఎస్ రాహుల్ నేతృత్వంలో పాతిక వేల మందికి ఉప్మా ప్యాకెట్లు సిద్ధం చేసి గురువారం తెల్లవారుజామున విజయవాడకు పంపించారు. జిల్లా కలెక్టర్ ప్రశాంతి ఆదేశాల మేరకు, జైళ్ల శాఖ డీజీ కుమార్ విశ్వజిత్ ఆధ్వర్యంలో ఖైదీలు శ్రమించి టమాటా బాత్ తయారు చేశారు. ఒక్కో ప్యాకెట్ లోని 300 గ్రాముల ఉప్మాను ప్యాక్ చేసారు. కలెక్టర్ పర్యవేక్షణలో వీటిని విజయవాడలోని బాధితులకు అందించారు. గతంలో కరోనా సమయంలో రాజమండ్రి సెంట్రల్ జైలు ఖైదీలు లక్ష మాస్కులు తయారుచేసి (కుట్టి) ఇవ్వటం గమనార్హం. ఖైదీలు మానసిక పరివర్తన ద్వారా పెద్ద మనసు చేసుకొని ఇలాంటి విపత్తుల సమయంలో బాధితులను ఆదుకోవడంలో సెంట్రల్ జైల్లోంచే తమ వంతు మానవతా సహాయాన్ని అందించడం ఎంతో ఆనందమని సూపరింటెండెంట్ శ్రీరామ్ రాహుల్ పేర్కొన్నారు. ఆపదలో బాధితులను ఆదుకోవటం మానవత్వమని ప్రత్యక్ష నిదర్శనం అని అన్నారు. ఈ జలవిపత్తు వేళ దాతలంతా స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. ఈ అవకాశాన్నిచ్చిన జిల్లా కలెక్టర్, జైలుశాఖ డీజీలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కష్టపడిన ఖైదీలకు ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు , అభినందనలు తెలిపారు.


## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రత్యేక కలెక్టర్,
తెలుగు గంగ ప్రాజెక్టు, నెల్లూరు వారి కార్యావర్తనములు
**ఫారం నెం. VII**

Rc.: A3/199/2017 తేది: 02-09-2024
Rc.: బి1/131/2023 తేది: 02-07-2024

(2013 సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునః స్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్ర ప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 25, సబ్ రూల్ (1) ననుసరించి)

**రూఢీ ప్రకటన**

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన భూములను మరియు వాటి విస్తీర్ణములను 1.94 ఎకరములు ప్రజా ప్రయోజనముకై అనగా రైట్ మైనర్ అఫ్ 14 యల్ మేజర్ శ్రీకోలను డిస్ట్రిబ్యూటరీ క్రింద 4యల్ డిపి కి.మీ.0.000 నుండి కి.మీ.0.525 యొక్క జి.కె.యన్. (యన్.యఫ్.సి) కాలువ ఎక్స్‌టెన్షన్ కొరకు నెల్లూరు జిల్లా, దగదర్తి మండలము, దుండిగం గ్రామమునకు సంబంధించిన భూములు కావలెనని శ్రీ ప్రత్యేక కలెక్టర్, తెలుగు గంగ ప్రాజెక్ట్, నెల్లూరు వారు భావించినందున, 2013 సంవత్సరం 30వ చట్టంలోని 15వ విభాగంననుసరించి సంబంధిత వ్యక్తుల నుండి వచ్చిన అభ్యంతరములను విచారణ జరిపిన పిమ్మట వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజా ప్రయోజనము నిమిత్తము భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్ నిధులను ఆర్థిక సంవత్సరం 2024-25 నకు సమకూర్చినారు. ఈ క్రింది రూఢి ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19 (1) విభాగంననుసరించి చేయబడినది.

**రూఢీ ప్రకటన**

శ్రీయుత ప్రత్యేక కలెక్టర్, తెలుగు గంగ ప్రాజెక్ట్, నెల్లూరు వారు 2013వ సంవత్సరం 30 వ చట్టంలోని 19 (1) విభాగంనసరించిన ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణంలను ప్రజా ప్రయోజనమునకై అనగా రైట్ మైనర్ అఫ్ 14 యల్ మేజర్ శ్రీకొలను డిస్ట్రిబ్యూటరీ జి.కె.యన్. (యన్.యఫ్.సి) కాలువ ఎక్ష్ టెన్షన్ కొరకు అవసరమైనవని ఇందుములముగా ప్రకటన చేసియున్నారు.

**షెడ్యూలు**

జిల్లా: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు మండలం: దగదర్తి గ్రామం: దుండిగం

| క్ర. మ సం ఖ్య | సర్వే నెం. డివిజన్ నెం. | మొత్తం విస్తీర్ణం (ఎ.సెం.) | భూసేకరణ క్రింద విస్తీర్ణం (ఎ.సెం.) | తర గతి | సంబంధిత ఆసామి పేరు చిరునామా | సరిహద్దులు ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | చెట్టు కట్టడములు పంట వివరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 477-1 | 0.14 | 0.14 | పట్టా మెట్ట | వడ్లమూడి రామయ్య | 479 | 474 | 476 | 478 | సాగు భూమి |
| 2 | 479-2 | 0.41 | 0.18 | పట్టా మెట్ట | కొమ్మి వెంకటేశ్వర్లు తండ్రి వెంకట సుబ్బయ్య | 218/2 | 477 | 480 | 220 | సాగు భూమి |
| | | | 0.23 | పట్టా మెట్ట | కొమ్మి వెంకట రమణయ్య తండ్రి వెంకట సుబ్బయ్య | 218/2 | 477 | 480 | 220 | సాగు భూమి |
| 3 | 471-3 | 1.39 | 1.39 | పట్టా మెట్ట | మొద్దు పొలమ్మ భర్త తిరుపయ్య | 474 | 420 | 470 | 472 | సాగు భూమి |
| | మొత్తం | 1.94 | 1.94 | | | | | | | |

ఈ భూముల ప్లాన్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), సోమశిల ప్రాజెక్టు, ఆత్మకూరు వారి కార్యాలయములో ఉండచమైనది. దానిని ఈ కార్యాలయపు పనివేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకోవచ్చును. ఈ భూసేకరణ వలన నిర్వాసితులయిన వారు ఎవ్వరును లేరు.

బొగ్గుగనులు, ఇనుపరాయి, 'పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరుభూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగములను మాత్రమే త్రవ్వుట గాని తొలగించుట గాని చేయవలెను.

సం/- **శ్రీ బి. చిన్న ఓబులేసు,** M.A., B.Ed., స్పెషల్ కలెక్టర్, తెలుగు గంగ ప్రాజెక్టు, నెల్లూరు



# సంచలనం సృష్టిస్తున్న
# సేవ్ అమెరికా

## విడుదలైన కొద్ది సేపటికే బెస్ట్ సెల్లర్ బుక్
## ప్రత్యేక ఆకర్షణగా రక్తమోడుతున్న ట్రంప్ కవర్‌పేజీ

**సంచలనాలకు.. వివాదాలకు.. దూకుడుతనానికి.. నోటికి వచ్చినట్లు మాట్లాడటానికి కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తుంటారు అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. మరోసారి అమెరికాకు అధ్యక్షుడిగా ఎన్నిక కావాలన్న పట్టుదలతో ఉన్న ఆయన విపరీతంగా శ్రమిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో దూకుడు ప్రదర్శిస్తున్న ఆయన.. తాజాగా రాసిన ఆయన పుస్తకం పెను సంచలనంగా మారింది. ఆయన కొత్త పుస్తకం "సేవ్ అమెరికా" సంచలనంగా మారింది. మరిన్ని వివరాలలోకి వెళితే....**

అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రచారంలో దూకుడు ప్రదర్శిస్తున్నారు. ఆయన కొత్త పుస్తకం 'సేవ్ అమెరికా' విడుదలైన కొద్దిసేపటికే అమెజాన్లో బెస్ట్ సెల్లర్గా నిలిచింది. 92.06 డాలర్ల ధర ఉన్నప్పటికీ, 'ప్రెసిడెంట్స్ అండ్ హెడ్స్ ఆఫ్ ది స్టేట్ బయోగ్రఫీస్' జాబితాలో మొదటి స్థానంలో నిలిచింది,మొత్తం జాబితాలో 13వ స్థానంలో ఉంది. ఈ పుస్తకంలో ట్రంప్ తన అధ్యక్ష పదవీకాలం,ప్రచార సమయంలోని ముఖ్యమైన సంఘటనలను వివరించారు. జులై నెలలో పెన్సిల్వేనియాలో బట్లర్ పట్టణంలో ఎన్నికల ప్రచార సభలో ఓ యువకుడు కాల్పులు జరిపిన ఘటన గుర్తుంచుకుంటే,ఆ సమయంలో రక్తమోడుతున్న గాయంతో ఉన్నప్పటికీ,ట్రంప్ సత్వరంగా తేరుకుని వేదికపై పిడికిలి బిగించి'ఫైట్' అంటూ నినదించినప్పటి ఫొటో పుస్తక కవర్ పేజీపై ప్రింట్ చేశారు. 'సేవ్ అమెరికా'లో తన తొలిపాలనకు సంబంధించిన ముఖ్యఘట్టాలు పుస్తకంలో జర్మనీ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్, ఉత్తరకొరియా నాయకుడు కిమ్ జోంగ్ ఉన్తో ఉన్న ఫొటోలను కూడా చేర్చినట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంది.ట్రంప్ మెటా సీఈఓ మార్క్ జుకర్బర్గ్పై విమర్శలు, రష్యా అధ్యక్షుడు పుతిన్తో భేటీ గురించి సమర్థన కూడా ఈ పుస్తకంలో ఉంది.'సేవ్ అమెరికా'లో, తన గత పదవీకాలంతో పాటు, మరోసారి అధ్యక్షుడిగా ఎన్నికైతే ఎలాంటి పాలన అందించాలనుకుంటున్నారో వెల్లడించారు.పన్నులు, అంతర్జాతీయ దౌత్యం, సరిహద్దు భద్రత వంటి అంశాలను కూడా ప్రస్తావించారు.ట్రంప్ తన సోషల్ మీడియా యాప్ 'ట్రూత్'లో ఈ పుస్తకాన్ని ప్రమోట్ చేసి, అందులోని ప్రతీ ఫొటోను తానే ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ పుస్తకం హార్డ్ కవర్ పబ్లిషర్ ఇచ్చిన డిస్కౌంట్ అనంతరం %వి% 92.06 కు లభిస్తుంది. ఈ పుస్తకాన్ని విన్నింగ్ టీమ్ పబ్లిషింగ్ సంస్థ ప్రచురించింది.

ఎలాంటి పాలన అందిస్తానంటే

"తన గత పదవీకాలంతో పాటు మరోసారి అధ్యక్షుడిగా ఎన్నికైతే ఎలాంటి పాలన అందించాలని ఆయన యోచిస్తున్నారో ఈ పుస్తకంలో పేర్కొన్నారు. 'సేవ్ అమెరికా'లో తన తొలిపాలనకు సంబంధించిన ముఖ్యఘట్టాలను పొందుపరిచారు. పన్నులు, అంతర్జాతీయ దౌత్యం, సరిహద్దు భద్రత వంటి అంశాలను ప్రస్తావించారు" అని అమెజాన్ వెల్లడించింది. ఈ పుస్తకం గురించి తన సోషల్ మీడియా యాప్ 'ట్రూత్'లో ట్రంప్ ప్రమోట్ చేసుకున్నారు. అందులో పొందుపరిచిన ప్రతిఫొటోను తానే ఎంపిక చేసినట్లు చెప్పారు. దేశభక్తులు ఈ చరిత్ర తెలుసుకోవడం తప్పనిసరనే అర్థంలో పోస్టు పెట్టారు.




### ఈ పుస్తకం దేని గురించి?

ట్రంప్ అధికారంలో ఉన్న కాలం, ఆయన అధ్యక్ష ఎన్నికల ప్రచారాలకు సంబంధించిన చిత్రాలు, చిన్న చిన్న సరదా సంఘటనలు, జ్ఞాపకాల సమాహారమే ఈ పుస్తకం. పెన్సిల్వేనియా ర్యాలీలో ట్రంప్ పై హత్యాయత్నం నుంచి బయటపడిన తర్వాత అసోసియేటెడ్ ప్రెస్ ఫొటోగ్రాఫర్ పీటర్ తీసిన ఐకానిక్ చిత్రాన్ని ఈ పుస్తకానికి ముఖచిత్రంగా పెట్టారు.

### మెర్కెల్, కిమ్ లతో..

ఈ పుస్తకం విడుదలకు ముందు దానిలోని కొన్ని భాగాలను ముందుగానే ఎంపిక చేసిన మీడియా సంస్థలకు విడుదల చేశారు. వాటిలో టైగర్ వుడ్స్, ఏంజెలా మెర్కెల్, కిమ్ జోంగ్ ఉన్ వంటి వ్యక్తులతో ట్రంప్ ఫొటోలు ఉన్నాయి. 2018లో హెల్సింకిలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో తాను జరిపిన సమావేశాన్ని ట్రంప్ ఈ పుస్తకంలో సమర్థించుకున్నారు.

ఐకానిక్ మూమెంట్స్

అమెరికా 45వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ తన నాలుగేళ్ల చరిత్రను, తన తదుపరి పదవీకాలానికి ఒక దార్శనికతను ఈ పుస్తకంలో పొందుపరిచారని అమెజాన్ పేర్కొంది. సేవ్ అమెరికా"లో ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ ఐకానిక్ మూమెంట్స్ తో నిండి ఉందని పేర్కొంది. ప్రపంచ నాయకులతో చారిత్రాత్మక శిఖరాగ్ర సమావేశాల నుండి వైట్ హౌస్ నుండి స్పష్టమైన దృశ్యాల వరకు అందులో పొందుపర్చారని ప్రశంసించింది.

### 24 కోట్ల మంది అమెరికన్ల ఓట్లు

ఈ ఏడాది నవంబర్ 5న అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. దాదాపు 24 కోట్ల మంది అమెరికన్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. డెమోక్రటిక్ పార్టీ నుంచి కమలా హారిస్, రిపబ్లికన్ పార్టీ నుంచి ట్రంప్ అధ్యక్ష రేసులో ఉన్నారు. ఇప్పటికే వీరిద్దరూ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. మొత్తం 50 రాష్ట్రాలున్న అమెరికాలో 7 రాష్ట్రాలు ముఖ్యమైనవి. అగ్రరాజ్యానికి అధ్యక్షుడు ఎవరనేది ఈ ఏడు రాష్ట్రాలు నిర్ణయిస్తాయి. దీంతో తటస్థ ఓటర్లను తమ వైపునకు తిప్పుకునేందుకు ఇరు పార్టీలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి.

### ఉత్కంఠ రేపుతున్న ఎన్నికలు

ప్రస్తుత అధ్యక్షుడు జో బిడెన్ అమెరికా అధ్యక్ష ఎన్నికల నుంచి వైదొలగడంతో కమలా హారిస్ రేసులోకి దిగడంతో ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి. కమలా హారిస్పై మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి ట్రంప్ విమర్శలు గుప్పిస్తున్నారు. వీరితో పాటు జో బిడెన్, కమలా హారిస్ కూడా ట్రంప్పై విమర్శలు గుప్పిస్తున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఇరు పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. స్వింగ్ స్టేట్స్ అని పిలువబడే ఈ రాష్ట్రాలు యునైటెడ్ స్టేట్స్ అధ్యక్షుడిగా ఎవరు ఉండాలో నిర్ణయిస్తాయి. ఆ రాష్ట్రాలు అరిజోనా, జార్జియా, మిచిగాన్, నెవాడా, నార్త్ కరోలినా, పెన్సిల్వేనియా, విస్కాన్సిన్. దీంతో అక్కడి తటస్థ ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ఇరు పార్టీలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి.

### బెస్ట్ సెల్లర్‌గా 'సేవ్ అమెరికా'

అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ప్రచారంలో దూకుడుగా ఉన్నారు. అతనితో పాటు తన పుస్తకం సేవ్ అమెరికా కూడా హవా కొనసాగిస్తుంది. అతని కొత్త పుస్తకం 'సేవ్ అమెరికా' విడుదలైన కొద్దిగంటల్లోనే అమెజాన్ బెస్ట్ సెల్లర్గా నిలిచింది. దీని ధర కొంచెం ఎక్కువగా 92.06డాలర్లుగా ఉన్నప్పటికీ, ఇది అమెజాన్లో 'ప్రెసిడెంట్స్ అండ్ హెడ్స్ ఆఫ్ స్టేట్ బయోగ్రఫీస్' జాబితాలో అగ్రస్థానంలో ఉంది. మొత్తం మీద 13వ స్థానంలో ఉంది. ఈ పుస్తకంలో ట్రంప్ తన అధ్యక్ష పదవీ కాలం, ప్రచార సమయంలోని ముఖ్య సంఘటనల గురించి వివరించాడు. జులైలో పెన్సిల్వేనియాలోని బట్లర్ పట్టణంలో ప్రచార ర్యాలీలో ఓ యువకుడు ట్రంప్ పై కాల్పులు జరిపిన ఘటన గుర్తుండే ఉంటుంది.. ఆ సమయంలో రక్తమోడుతున్నప్పటికీ ట్రంప్ త్వరగా కోలుకుని వేదికపై పిడికిలి బిగించి 'ఫైట్' అంటూ నినదిస్తున్న ఫొటో సోషల్ మీడియాతో తెగ వైరల్ అయింది. ఆ ఫొటోనే పుస్తకం కవర్ పేజీలో ముద్రించారు.

## సేవ్ అమెరికా పుస్తకానికి ట్రంప్ ప్రచారం

ట్రూత్ సోషల్ పోస్ట్ లో ట్రంప్ ఈ పుస్తకాన్ని ప్రమోట్ చేస్తున్నారు. "నా కొత్త పుస్తకం ఈ రోజు వస్తుంది! మీ కాపీ దొరికిందా? వైట్ హౌస్ లో ఉన్నప్పటి నుంచి ప్రస్తుతం అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారం వరకు ప్రతి ఫొటోను ఎంపిక చేశాను. యు.ఎస్. చరిత్రపై, ముఖ్యంగా అమెరికా ఫస్ట్ పేట్రియాట్స్ కోసం ఈ పుస్తకం తప్పక ఉండాలి" అని ట్రంప్ ఆ పోస్ట్ లో రాశారు.

### 'సేవ్ అమెరికా'లో ట్రంప్ మొదటి టర్మ్ ముఖ్యాంశాలు

అప్పటి జర్మన్ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్, ఉత్తర కొరియా నియంత కిమ్ లతో ఉన్న ఫొటోలు ఈ పుస్తకంలో ఉన్నాయని ఓ అంతర్జాతీయ మీడియా కథనం పేర్కొంది. మెటా సీఈవో మార్క్ జుకర్బర్గ్పై విమర్శలు, రష్యా అధ్యక్షుడు పుతిన్తో సమావేశాన్ని సమర్థించుకుంటున్నట్లు పేర్కొంది. "తన గత పదవీకాలంతో పాటు, తాను మళ్లీ అధ్యక్షుడిగా ఎన్నికైతే ఎలాంటి పాలన అందించాలనే ఆలోచనను ఈ పుస్తకంలో పేర్కొన్నాడు. 'సేవ్ అమెరికా'లో తన తొలి పరిపాలనలోని ముఖ్యాంశాలను పొందుపరిచాడు. పన్నులు వంటి అంశాలు, అంతర్జాతీయ దౌత్యం , సరిహద్దు భద్రతను ప్రస్తావించారు" అని అమెజాన్ వెల్లడించింది. ట్రంప్ తన సోషల్ మీడియా యాప్ 'ట్రూత్'లో ఈ పుస్తకం గురించి ప్రచారం చేశారు. అందులో పొందుపరిచిన ఛాయాచిత్రాన్ని ఎంపిక చేసినట్లు తెలిపారు. దేశభక్తులకు ఈ చరిత్ర తప్పక తెలుసుకోవాలనే కోణంలో పోస్ట్ చేశారు.




## రక్తమోడుతున్న ఫోటో

జులై నెలలో పెన్సిల్వేనియాలోని బట్లర్ పట్టణంలో ఎన్నికల ప్రచార సభలో ట్రంప్ ప్రసంగిస్తుండగా ఓ యువకుడు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. రక్తమోడుతున్న గాయంతో ఒక్కక్షణం నిర్ఘాంతపోయిన ట్రంప్ ఆ వెంటనే తేరుకొని వేదికపై పిడికిలి బిగించి, ఫైట్ అంటూ నినదిస్తున్న సమయంలో తీసిన ఫొటో నెట్టింట్లో విపరీతంగా చక్కర్లు కొట్టింది. ఆ దృశ్యాన్నే ఆయన కవర్ పేజ్పై వాడారు. అప్పటి జర్మనీ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్, ఉత్తరకొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్తో ఉన్న ఫొటోలను ఈ పుస్తకంలో పొందుపరిచినట్లు అంతర్జాతీయ మీడియా కథనం పేర్కొంది. అలాగే మెటా సీఈఓ మార్క్ జుకర్బర్గ్పై విమర్శలు, రష్యా అధ్యక్షుడు పుతిన్తో భేటీని సమర్థించుకోవడం ఇందులో కనిపిస్తుందని తెలిపింది.

### ఈ పుస్తకం కవర్ పేజీగా..

జులైలో ట్రంప్ మీద హత్యాయత్నం జరగటం..ఆయన పై జరిగిన కాల్పుల వేళ.. త్రుటిలో తప్పించుకోవటం.. తన చెవికి గాయమైనా పట్టించుకోకుండా.. రక్తమోడుతున్న గాయంతో పిడికిలి బిగించి.. ఫైట్ అంటూ నినదిస్తున్న వేళ తీసిన ఫోటోను వాడారు. ఈ ఫోటో నెట్ లోనూ తీవ్ర సంచలనంగా మారటం తెలిసిందే. ఈ పుస్తకంలో నాటి జర్మన్ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్.. ఉత్తరకొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ తో ఉన్న ఫోటోలను ఈ బుక్ లో వాడారు.

ఈ పుస్తకంలో మెటా సీఈవో మార్క్ జుకర్ బర్గ్ పై విమర్శలు.. రష్యా అధ్యక్షుడు పుతిన్ తో భేటీని సమర్థించుకోవటం లాంటి అంశాలు ఈ పుస్తకంలో ఉన్నాయి. అంతేకాదు..తాను మరోసారి అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైతే ఎలాంటి పాలన అందించాలన్న అంశాన్ని ఆయన ఆలోచిస్తున్నారో.. ఆ విషయాల్ని కూడా ఈ పుస్తకంలో పేర్కొన్నారు. పాలనకు సంబంధించి పలు కీలక అంశాలపై తన అభిప్రాయాల్ని ఇందులో పొందుపర్చారు. తనతాజా పుస్తకం గురించి ట్రంప్ కు చెందిన సోషల్ మీడియా ట్రూత్ లోనూ ప్రమోట్ చేసుకున్నారు. మొత్తంగా ఎన్నికల వేళ.. ట్రంప్ పుస్తకం హాట్ టాపిక్ గా మారింది.

– సత్యగోపాల్, హైదరాబాద్



# ఆసియా టీటీ టోర్నీకి శ్రీజ

దిల్లీ: ఆసియా టేబుల్ టెన్నిస్ ఛాంపియన్షిప్లో పోటీపడే భారత క్రీడాకారుల బృందంలో తెలంగాణ అమ్మాయి ఆకుల శ్రీజ చోటు దక్కించుకుంది. ఇటీవల జరిగిన పారిస్ ఒలింపిక్స్లో ఆమె ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. పతకం గెలవకపోయినా బరిలో దిగిన తొలిసారే ప్రదర్శనతో మెప్పించింది. వచ్చే నెల 7 నుంచి కజకిస్థాన్లో ఈ ఆసియా టీటీ ఛాంపియన్షిప్ జరుగుతుంది. మహిళల జట్టులో శ్రీజతో పాటు మనిక బత్రా, ఐహిక ముఖర్జీ, దియా, సుతీర్థ ముఖర్జీ ఉన్నారు. మనిక కెప్టెన్గా వ్యవహరిస్తుంది. దిగ్గజ ఆటగాడు శరత్ కమల్ సారథ్యం వహిస్తున్న పురుషుల జట్టులో మానవ్ థాకర్, హర్మీత్ దేశాయ్, సత్యన్, మానూష్ షా ఉన్నారు. ఈ పోటీల్లో భారత క్రీడాకారులు ఉత్తమ ప్రదర్శన చేస్తారని ఆశిస్తున్నట్లు కోచ్ మాసిమో కాన్స్టాంటిని పేర్కొన్నాడు. పారిస్లో భారత మహిళల జట్టు తొలిసారి క్వార్టర్స్ చేరి చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే.

ఇప్పుడే రిటైరవను... శరత్ కమల్: పారిస్ ఒలింపిక్స్ తర్వాత ఆటకు వీడ్కోలు పలుకుతాడని భావించిన భారత టేబుల్ టెన్నిస్ ఆటగాడు ఆచంట శరత్ కమల్ తన మనసు మార్చుకున్నాడు. ప్రొఫెషనల్ టూర్లో మరో సీజన్ ఆడాలని అనుకుంటున్నట్లు 42 ఏళ్ల శరత్ కమల్ తెలిపాడు. వచ్చేనెలలో ఆస్తానాలో జరిగే ఆసియా ఛాంపియన్షిప్లో బరిలో దిగే భారత జట్టుకు బుధవారం శరత్ కమల్ను కెప్టెన్గా ఎంపికయ్యాడు. రాబోయే 9-12 నెలలు చురుగ్గా ఆడతా. అదే సమయంలో ఐఓసీ, ఐటీటీఎఫ్లో అవకాశాలను పరిశీలిస్తున్నా. టీటీఎఫ్ఐతో కలిసి దేశంలో టేబుల్ టెన్నిస్ వ్యవస్థ నిర్మాణం.. సమాఖ్య, సాయ్ల మధ్య సమన్వయం.. కార్పొరేట్ స్పాన్సర్షిప్ల కోసం ప్రయత్నం చేయాలని భావిస్తున్నా. 2026 ఆసియా క్రీడల్లో ఆడాలా లేదా అన్నది వచ్చే ఏడాది నిర్ణయించుకుంటా అని శరత్ కమల్ పేర్కొన్నాడు.



# భారత్‌కు అత్యధిక పతకాలు

## జయహో హర్విందర్-ఆర్చరీలో స్వర్ణం




పారిస్ : టోక్యో ఒలింపిక్స్లో ఉత్తమంగా ఏడు పతకాలతో నెలకొల్పిన రికార్డును ఈసారి భారత అథ్లెట్లు అధిగమిస్తారనే ఆశలు రేకెత్తాయి. రెండంకెల పతకాల లక్ష్యం సాధ్యమవుతుందనే అనిపించింది. కానీ పారిస్లో ఆరు పతకాలకు పరిమితమైంది భారత బృందం. అయితే పారా అథ్లెట్లు మాత్రం గత రికార్డును అధిగమించడమే కాదు.. ఈసారి పెట్టుకున్న 25 పతకాల లక్ష్యాన్ని అందుకునే దిశగా అడుగులు వేస్తున్నారు. టోక్యోలో 19 పతకాలతో నెలకొల్పిన రికార్డును బద్దలు కొట్టిన భారత్.. ఇంకో నాలుగు రోజులు ఆటలుండగానే పతకాల సంఖ్యను 24కు చేర్చింది. బుధవారం ఆర్చర్ హర్విందర్ సింగ్ స్వర్ణం సాధిస్తే.. షాట్పుటర్ సచిన్ ఖిలారి రజతం గెలిచాడు.

పారిస్ పారిస్లో పారా అథ్లెట్లు అంచనాలను మించిపోయారు. అయిదు రోజుల వ్యవధిలోనే అయిదు స్వర్ణాలు సహా 24 పతకాలు సాధించి అబ్బురపరిచారు. నాలుగో రోజే 20 పతకాల మార్కును అందుకుని మూడేళ్ల కిందట టోక్యోలో 19 పతకాలతో నెలకొల్పిన రికార్డును తిరగరాశారు. భారత కాలమానం ప్రకారం మంగళవారం అర్ధరాత్రి దాటాక హైజంప్ టీ-63 విభాగంలో శరద్ కుమార్ రజతం (1.88 మీటర్లు), తంగవేలు మరియప్పన్ కాంస్యం (1.85 మీటర్లు) సాధించగా.. జావెలిన్ త్రోలో అజీత్ ఎఫ్-46 విభాగంలో రజతం (65.52 మీటర్లు), గుర్జర్ సుందర్ సింగ్ (64.96 మీటర్లు) కాంస్యం గెలిచారు. దీంతో భారత్ 20 పతకాల మార్కును అందుకుంది. మంగళవారం రాత్రి లక్ష్య అథ్లెట్ దీప్తి జీవాంజి 400 మీటర్ల పరుగు టీ-20 విభాగంలో కాంస్యం సాధించిన సంగతి తెలిసిందే. ఇక బుధవారం షాట్పుటర్ సచిన్ ఖిలారి భారత్కు 21 పతకాన్ని అందిస్తే.. హర్విందర్ 22వ పతకాన్ని సాధించి పెట్టాడు. షాట్పుట్ ఎఫ్-46 విభాగంలో ప్రపంచ ఛాంపియన్ అయిన సచిన్ 16.32 మీటర్ల దూరం గుండును విసిరి రజతం కైవసం చేసుకున్నాడు. ఈసారి ట్రాక్ అండ్ ఫీల్డ్లో భారత్కు దక్కిన 11వ పతకమిది. గ్రెగ్ స్టివార్ట్ (కెనడా) 16.38 మీటర్లతో స్వర్ణం సాధించగా.. లూకా బకోవిచ్ (క్రొయేషియా) 16.27 మీటర్లతో కాంస్యం గెలిచాడు. మహారాష్ట్రలోని కరగాని అనే గ్రామంలో వ్యవసాయ కుటుంబానికి చెందిన సచిన్కు చిన్నతనంలో రోడ్డు ప్రమాదం వల్ల ఎడమ చేతికి వైకల్యం ఏర్పడింది. ఈ ఏడాది మేలో జపాన్ వేదికగా జరిగిన ప్రపంచ పారా అథ్లెటిక్స్లో 16.30 మీటర్లతో ఆసియా రికార్డు నెలకొల్పి ఛాంపియన్గా నిలిచాడు. ఇప్పుడు అంతకంటే మెరుగైన ప్రదర్శనే చేసినా రజతమే దక్కింది. నేను స్వర్ణం మీదే గురి పెట్టా. కానీ అది జరగలేదు. నా ఉత్తమ ప్రదర్శనను అందుకున్నప్పటికీ నేను సంతృప్తిగా లేను. ఇంకా మెరుగ్గా విసరాల్సింది అని సచిన్ పేర్కొన్నాడు. ప్రస్తుతం భారత్ 5 స్వర్ణాలు, 9 రజతాలు, 10 కాంస్యాలు కలిపి మొత్తంగా 24 పతకాలతో పట్టికలో 13వ స్థానంలో ఉంది.

షూటింగ్, సైక్లింగ్లో నిరాశే: షూటింగ్ 50 మీటర్ల పిస్టల్ ఎస్హెచ్-1 విభాగంలో పతకాలు సాధిస్తారని అంచనాలున్న నిహాల్ సింగ్, రుద్రాంశ్లకు నిరాశ తప్పలేదు. వీళ్లిద్దరూ అర్హత రౌండ్లో విఫలమయ్యారు. 522 స్కోర్తో నిహాల్ 19వ స్థానంలో నిలవగా.. 517 స్కోర్తో రుద్రాంశ్ 22వ స్థానానికి పరిమితమయ్యాడు. సైక్లింగ్లో అర్షద్ షేక్ 11వ, జ్యోతి గదారియా 16వ స్థానంలో నిలిచారు. భవీనా ఔట్: 2020 పారాలింపిక్స్లో రజతం గెలిచిన టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి భవీనాబెన్ పటేల్.. పారిస్లో నిరాశపరిచింది. మహిళల క్లాస్-4 క్వార్టర్ ఫైనల్లో భవీనా 1-3తో యింగ్ జౌ (చైనా) చేతిలో పరాజయం పాలైంది.

### జయహో హర్విందర్ ఆర్చరీలో స్వర్ణం

పారా ఆర్చర్ హర్విందర్ సింగ్ అదరగొట్టాడు. టోక్యో పారాలింపిక్స్లో కాంస్యానికి పరిమితమైన అతను.. పారిస్లో అద్భుత ప్రదర్శనతో స్వర్ణం సాధించాడు. బుధవారం ఆద్యంతం నిలకడగా రాణించిన అతను పురుషుల రికర్వ్ ఓపెన్ విభాగంలో విజేతగా నిలిచాడు. పారాలింపిక్స్లో పసిడి నెగ్గిన తొలి భారత ఆర్చర్ హర్విందరే కావడం విశేషం. ఏకపక్షంగా సాగిన ఫైనల్లో హర్విందర్ 6-0తో పోలెండ్ క్రీడాకారుడు సిస్జెక్ లూకాజ్పై ఘనవిజయం సాధించాడు. అంతకుముందు సెమీస్లో హర్విందర్ 7-3తో అరబ్ అమేరి మహ్మద్ రెజా (ఇరాన్)ను ఓడించాడు. క్వార్టర్స్లో హర్విందర్.. ప్రపంచ నం.9 హెక్టర్ జులియో (కొలంబియా)ను 6-2తో ఓడించడం విశేషం. అంతకుముందు హర్విందర్ మరో రెండు విజయాలతో క్వార్టర్స్ చేరాడు. హరియాణాలోని అజిత్ నగర్కు చెందిన హర్విందర్ ఏడాదిన్నర వయసులో డెంగీ బారిన పడ్డాడు. చికిత్సల భాగంగా ఇచ్చిన సూది మందు చికిత్స వికటించడంతో అతడి కాళ్లలో సమస్య తలెత్తింది. పాదాల్లో ఇబ్బంది వల్ల అతను సరిగా నిలబడలేడు. 2012 లండన్ పారాలింపిక్స్ చూసిన సమయంలో అతడికి పారా ఆర్చర్ కావాలన్న ఆశ కలిగింది. ఆ ఆటలో నైపుణ్యం సంపాదించి 2017 పారా ఆర్చరీ ప్రపంచకప్లో పోటీపడ్డాడు. టోక్యో పారాలింపిక్స్లో అతను కాంస్యం నెగ్గాడు. 33 ఏళ్ల హర్విందర్కు చదువు మీద ఎంతో ఆసక్తి ఉంది. అతను ఆర్థిక శాస్త్రంలో పీహెచ్డీ చేస్తున్నాడు.

పారాలింపిక్స్ పురుషుల క్లబ్ త్రో (ఎఫ్ 51)లో భారత అథ్లెట్లు అదరగొట్టారు. దేశానికి స్వర్ణ, రజత పతకాలను అందించారు. అదిరే ప్రదర్శనతో ధరంబీర్ సింగ్ స్వర్ణం చేజిక్కించుకోగా.. ప్రణవ్ రజతం గెలుచుకున్నాడు. ధరంబీర్ 34.92 మీటర్ల త్రోతో విజేతగా నిలిచాడు. తన అయిదో ప్రయత్నంలో అతడు ఈ ప్రదర్శన చేశాడు. ప్రణవ్ 34.59 మీటర్లతో త్రోతో రెండో స్థానంలో నిలిచాడు. సెర్బియాకు చెందిన దిమిత్రిజెవిచ్ జెల్కో (34.18) కాంస్యం గెలుచుకున్నాడు. ఈ ఈవెంట్లో పోటీపడ్డ మరో భారత ఆటగాడు అమిత్ కుమార్ ఆఖరి స్థానంలో నిలిచాడు. మరోవైపు మహిళల టీ12 100మీ పరుగులో భారత అమ్మాయి సిమ్రన్ (12.17సె) సెమీఫైనల్కు చేరుకుంది.

శిష్యుణ్ని కాపాడబోయి.. పారిస్ పారాలింపిక్స్ జావెలిన్ త్రోలో రజతం గెలిచిన అజీత్ సింగ్ యాదవ్.. వికలాంగుడిగా మారడం వెనుక ఓ విషాద గాథ ఉంది. అతను రైలు ప్రమాదంలో తన శిష్యుడిని కాపాడబోయి చేతిని పోగొట్టుకున్నాడు. యుక్త వయసు నుంచే క్రీడల మీద అమితాసక్తి ఉన్న అజీత్.. గ్వాలియర్లో లక్ష్మీబాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్లో రీసెర్చ్ అసిస్టెంట్గా పని చేస్తున్న సమయంలో 2017లో తన శిష్యుడైన అన్షుమన్ సింగ్తో కలిసి జబల్పూర్లో ఓ పెళ్లికి హాజరయ్యాడు. డిసెంబరు 4న మైహార్ అనే స్టేషన్లో అజీత్, అన్షుమన్ మంచి నీళ్ల కోసం కిందికి దిగారు. కొన్ని నిమిషాలకే రైలు కదలగా.. పరుగెత్తి దాన్ని అందుకునే ప్రయత్నం చేశారు. ముందుగా అజీత్ రైల్లోకి ఎక్కేశాడు. కానీ అన్షుమన్ రైల్లోకి ఎక్కబోతూ కింద పడిపోగా.. అతణ్ని కాపాడే ప్రయత్నం చేశాడు అజీత్. ఈ క్రమంలో అన్షుమన్ ప్రమాదం తప్పించుకున్నాడు కానీ.. అజీత్ బోగీ కింద పడిపోయాడు. చేతి మీద చక్రం ఎక్కేసింది. ఆసుపత్రిలో చికిత్స అనంతరం తన చేయి తీసేశారు. తనను కాపాడే ప్రయత్నంలో గురువు చేయి పోయిందనే బాధ అన్షుమన్ను ఇప్పటికీ వెంటాడుతోంది. కానీ ఆ విషయం ఎప్పుడు ప్రస్తావించినా అజీత్ తనను హత్తుకుంటాడని.. ఇప్పుడు పారాలింపిక్స్లో రజతం గెలిచి సొంతగడ్డకు వస్తున్న అజీత్ను తాను హత్తుకునే సమయం వచ్చిందని భావోద్వేగానికి గురయ్యాడు అన్షుమన్. ముందు నుంచే క్రీడల మీద ఆసక్తి ఉన్న అజీత్.. చేతిని కోల్పోయినా మనో ధైర్యం కోల్పోకుండా ఒంటి చేత్తో జావెలిన్ సాధన చేసి పారాలింపిక్స్ స్థాయికి ఎదిగాడు. ఇప్పుడక్కడ రజతం కూడా సాధించాడు.

# సెమీస్‌లో ఫ్రిట్జ్, తియోఫె



పద్దెనిమిదేళ్లలో తొలిసారి ఓ అమెరికా ఆటగాడు యుఎస్ ఓపెన్ ఫైనల్లో ఆడనున్నాడు. ఆ దేశానికి చెందిన టేలర్ ఫ్రిట్జ్, ఫ్రాన్సిస్ తియోఫె సెమీఫైనల్లో తలపడనున్నారు. క్వార్టర్స్లో జ్వెరెవ్పై ఫ్రిట్జ్, దిమిత్రోవ్పై తియోఫె విజయం సాధించారు. మహిళల సింగిల్స్లో రెండో సీడ్ సబలెంక సెమీఫైనల్కు దూసుకెళ్లింది.న్యూయార్క్ అమెరికాకు చెందిన 12వ సీడ్ టేలర్ ఫ్రిట్జ్ యుఎస్ ఓపెన్ పురుషుల సింగిల్స్ సెమీఫైనల్కు దూసుకెళ్లాడు. క్వార్టర్ఫైనల్లో అతడు 7-6 (7-2), 3-6, 6-4, 7-6 (7-3)తో నాలుగో సీడ్ జ్వెరెవ్ (జర్మనీ)పై విజయం సాధించాడు. ఓ గ్రాండ్స్లామ్ టోర్నమెంట్ సెమీస్కు చేరడం ఫ్రిట్జ్కు ఇదే తొలిసారి. ఇంతకుముందు గ్రాండ్స్లామ్ క్వార్టర్స్ చేరిన నాలుగుసార్లూ ఓటమి చవిచూసిన ఫ్రిట్జ్ ఈసారి ఎంతో పట్టుదలను ప్రదర్శించాడు. పదునైన సర్వీసులు చేసిన అతడు.. మ్యాచ్లో 12 ఏస్లు సంధించాడు. 45 విన్నర్లు కొట్టాడు. అయితే 13 బ్రేక్ అవకాశాల్లో రెండింటిని మాత్రమే అతడు సద్వినియోగం చేసుకున్నాడు. మరోవైపు జ్వెరెవ్ నాలుగు డబుల్ ఫాల్ట్లు, 42 అనవసర తప్పిదాలతో దెబ్బతిన్నాడు. ఫ్రిట్జ్ సెమీస్లో సహచరుడు తియోఫెను ఢీకొంటాడు. 20వ సీడ్ తియోఫె క్వార్టర్ఫైనల్లో 6-3, 6-7 (5-7), 6-3, 4-1తో ఆధిక్యంలో ఉన్న దశలో ప్రత్యర్థి దిమిత్రోవ్ (బల్గేరియా) గాయంతో రిటైరయ్యాడు. ఇప్పటివరకు తియోఫెతో ముఖాముఖిలో 6-1తో ఫ్రిట్జే పైచేయి. 2003లో ఆండీ రాడిక్ విజయం తర్వాత ఏ అమెరికా ఆటగాడు కూడా యుఎస్ ఓపెన్ పురుషుల సింగిల్స్ టైటిల్ గెలవలేదు. ఇతర క్వార్టర్స్లో సినర్ (ఇటలీ)తో మెద్వెదెవ్ (రష్యా), డిమాన్వర్ (ఆస్ట్రేలియా)తో డ్రేపర్ (బ్రిటన్)తలపడనున్నారు. మరోవైపు మహిళల సింగిల్స్లో రెండో సీడ్ సబలెంక (బెలారస్) అలవోకగా సెమీఫైనల్లో అడుగుపెట్టింది. ఏకపక్షంగా సాగిన క్వార్టర్ఫైనల్లో ఆమె 6-1, 6-2తో ఏడో సీడ్ జెంగ్ (చైనా)ను చిత్తుగా ఓడించింది. తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించిన సబలెంక.. మ్యాచ్లో మూడు ఏస్లు, 16 విన్నర్లు కొట్టింది. నాలుగుసార్లు ప్రత్యర్థి సర్వీసును బ్రేక్ చేసింది. ఫైనల్లో చోటు కోసం ఆమె ఎమ్మా నవారో (అమెరికా)ను ఢీకొంటుంది. నవారో 6-2, 7-5తో బదోసా (స్పెయిన్)ను మట్టికరిపించింది. కెరీర్లో నవారోకు ఇదే తొలి గ్రాండ్స్లామ్ సెమీఫైనల్. మరో క్వార్టర్స్లో ముచోవా (చెక్) 6-1, 6-4తో హదద్ మయా (బ్రెజిల్)పై విజయం సాధించింది.

బోపన్న జోడీ ఔట్: యుఎస్ ఓపెన్లో భారత స్టార్ రోహన్ బోపన్న కథ ముగిసింది. అల్దిలా సుజియాది (ఇండోనేసియా)తో జతకట్టిన అతడు మిక్స్డ్ డబుల్స్ నుంచి నిష్క్రమించాడు. సెమీస్లో బోపన్న, సుజియాది జంట 3-6, 4-6తో డొనాల్డ్ యంగ్-టేలర్ టౌన్సెండ్ (అమెరికా) ద్వయం చేతిలో పరాజయపాలైంది. 44 ఏళ్ల బోపన్న ఇంతకుముందు పురుషుల డబుల్స్ నుంచి కూడా నిష్క్రమించాడు. బోపన్న, ఎబ్డెన్ (ఆస్ట్రేలియా) ద్వయం మూడో రౌండ్లో ఓడిపోయింది.

# 37 ఏళ్లకే కాలేయ వ్యాధి.. ప్రాణాలతో పోరాడుతున్న టాప్ ఆల్‌రౌండర్




భారత-ఐరిష్ క్రికెటర్, టాప్ ఆల్రౌండర్ సిమీ సింగ్ తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. గత కొన్ని రోజులుగా కాలేయం వైఫల్యంతో బాధపడుతున్న అతడు.. పరిస్థితి విషమించడంతో ప్రాణాలతో పోరాడుతున్నాడు. ప్రస్తుతం ఈ క్రికెటర్ గురుగ్రామ్లోని ఓ ఆసుపత్రిలో ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. కాలేయ మార్పిడి శస్త్రచికిత్స అనివార్యమవడంతో దాతల కోసం ఎదురుచూస్తున్నట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. 37ఏళ్ల సిమీ సింగ్ భారత్కు చెందినవాడే. పంజాబ్లోని మొహాలీలో జన్మించిన అతడు.. ఈ రాష్ట్రం తరఫున అండర్-14, అండర్-17 జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. ఆ తర్వాత టీమ్ఇండియా అండర్-19లో చోటు దక్కకపోవడంతో హోటల్ మేనేజ్మెంట్ చదువుకునేందుకు ఐర్లాండ్ ()కు వెళ్లి అక్కడే స్థిరపడ్డాడు. 2006లో డబ్లిన్లోని ఓ క్రికెట్ క్లబ్లో చేరి ప్రొఫెషనల్ క్రికెట్ను మళ్లీ మొదలుపెట్టాడు. ఆ తర్వాత ఐర్లాండ్ జాతీయజట్టుకు ఎంపికై ఇప్పుడు టాప్ ఆల్రౌండర్గా నిలిచాడు. ఆ జట్టు తరఫున ఇప్పటివరకు అంతర్జాతీయంగా 35 వన్డేలు, 53 టీ20లు ఆడాడు. వన్డేల్లో 39 వికెట్లు, టీ20ల్లో 44 వికెట్లు తీశాడు. 2021లో దక్షిణాఫ్రికాపై వన్డేలో సెంచరీ సాధించాడు.ఐదారు నెలల క్రితం సిమీ ఉన్నట్టుండి తీవ్రమైన జ్వరంతో బాధపడ్డాడు. అప్పటినుంచి అతడి ఆరోగ్యం క్షీణిస్తూ వచ్చింది. డబ్లిన్లో ఎన్ని హాస్పిటళ్లు తిరిగినా కారణం తెలియరాకపోవడంతో ఈ ఏడాది జూన్ చివర్లో భారత్కు తిరిగొచ్చాడు. ఇక్కడికి వచ్చిన తర్వాత కామెర్ల బారినపడి ఆసుపత్రిలో చేరాడు. అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించగా.. కాలేయం చెడిపోయినట్లు తేలింది. పరిస్థితి మరింత విషమించడంతో కుటుంబసభ్యులు అతడిని సెప్టెంబరు 3న గురుగ్రామ్లోని ఆసుపత్రిలో చేర్చారు. అతడు కోమాలోకి వెళ్లే ప్రమాదం ఉందని వైద్యులు చెబుతున్నారు. వీలైనంత త్వరగా కాలేయ మార్పిడి చేయాలని సూచించారు. ఇందుకు అతడి భార్య అంగీకరించి తన కాలేయంలో కొంత భాగం ఇచ్చేందుకు ముందుకొచ్చినట్లు సమాచారం.

## ఆపద్బాంధవుడిలా ఆదుకున్న అక్షర్ పటేల్..

# ఇండియా డి 164 ఆలౌట్



అనంతపురం: దులీప్ ట్రోఫీలో భాగంగా ఇండియా సితో జరుగుతున్న మ్యాచ్లో ఇండియా డి 164 పరుగులకు ఆలౌటైంది. అక్షర్ పటేల్ (86; 118 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్సు) తప్ప మిగతా బ్యాటర్లు రాణించలేదు. అథర్వ తైడే (4), యశ్ దుబే (10), కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (9), దేవ్దత్ పడిక్కల్ (0), రికీ భుయ్ (4), శ్రీకర్ భరత్ (13) వరుసగా పెవిలియన్ బాటపట్టారు. దీంతో ఇండియా డి 48 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో అక్షర్ పటేల్ కీలక ఇన్నింగ్స్ ఆడి ఆపద్బాంధవుడిలా ఆదుకున్నాడు. శరన్ష్ జైన్ (13), అర్ష్దీప్ సింగ్ (13) పరుగులు చేశారు. విజయ్కుమార్ వైశాఖ్ (3/19), హిమాన్షు చౌహాన్ (2/222), అన్షుల్ కాంబోజ్ (2/47) ఇండియా డిని పతనాన్ని శాసించారు. మానవ్ సుతార్, హృతిక్ షోకిన్ చెరో వికెట్ పడగొట్టారు.

# యూఎస్ ఓపెన్.. ప్రపంచ నంబర్ వన్‌కు షాక్



న్యూయార్క్: యూఎస్ ఓపెన్ 2024 ( 2024)లో ప్రపంచ నంబర్ వన్ ర్యాంకర్ ఇగా స్వైటెక్ ( )కు షాక్ తగిలింది. క్వార్టర్స్లో ఆమె ఆరో ర్యాంకర్ జెస్సికా పెగులా (అమెరికా) చేతిలో ఓటమిపాలై టోర్నీ నుంచి నిష్క్రమించింది. 2022 యూఎస్ ఓపెన్ విన్నర్ అయిన స్వైటెక్.. క్వార్టర్ ఫైనల్లో తొలి నుంచీ తడబడింది. దీంతో పెగులా సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శించిన జెస్సికా 6-2, 6-4తో వరుస సెట్లలో విజయం సాధించి సెమీస్కు దూసుకెళ్లింది. ఫైనల్స్లో చోటుకోసం ఆమె చెక్ రిపబ్లిక్ క్రీడాకారిణి కరోలినా ముచోవాతో తలపడనుంది. ఇక, మరో సెమీఫైనల్లో రెండో సీడ్ అరియానా సబలెంక (బెలారస్).. ఎమ్మా నవారో(అమెరికా)ను ఢీకొట్టనుంది. ఇందులో సబలెంకను ఓడించి నవారో ఫైనల్కు చేరుకుంటే.. మరో సెమీస్లో జెస్సికా విజయం సాధిస్తే.. ఈసారి యూఎస్ ఓపెన్ ఫైనల్లో అమెరికన్లే తలపడినట్లవుతుంది. జెస్సికాకు ఇదే తొలి గ్రాండ్స్లామ్ సెమీఫైనల్.

సెమీస్కు సినర్..

మరోవైపు పురుషుల సింగిల్స్లో టాప్ ర్యాంకర్ సినర్ (ఇటలీ) సెమీస్కు చేరుకున్నాడు. క్వార్టర్స్లో మెద్వెదెవ్ (రష్యా)పై 6-2, 1-6, 6-1, 6-4తో అద్భుత విజయం సాధించాడు. ఇప్పటికే జకోవిచ్, అల్కరాస్ లాంటి ఆటగాళ్లను ఓడించిన సినర్.. ఈసారి యూఎస్ ఓపెన్లో టైటిల్ ఫేవరెట్గా ఉన్నాడు. సెమీస్లో అతడు జాక్ డ్రేపర్ (బ్రిటన్)తో తలపడనున్నాడు.

## దూకుడుగా ఆడేందుకు

# గంభీర్ స్వేచ్ఛనిచ్చాడు

శ్రీలంక సిరీస్లో తనదైన శైలిలో ఆడేందుకు కోచ్ గౌతమ్ గంభీర్ స్వేచ్ఛను ఇచ్చినట్లు యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్ తెలిపాడు. తన ఆటతీరును మెరుగుపర్చుకోవడానికి దేశవాళీ టోర్నీలు కీలకమని పేర్కొన్నాడు.

తాను ఎలాంటి బెదరు లేకుండా ఆడేలా టీమ్ ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్ సాయం చేసినట్లు యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్ వెల్లడించాడు. కోచ్గా బాధ్యతలు చేపట్టిన తొలి సిరీస్లోనే గంభీర్ నుంచి జట్టుకు పూర్తి మద్దతు లభించిందన్నాడు. శ్రీలంక సిరీస్ సందర్భంగా నేను గంభీర్తో మాట్లాడాను. మీదైన శైలిలో మైదానంలో ఆడి ఆటను ఎంజాయ్ చేయండి.. మీకు అండగా ఉంటాము అని అతడు పేర్కొన్నాడు. ఆ మాటలు మాలో ఆత్మవిశ్వాసం నింపి నిర్భయంగా ఆడేలా చేశాయి అని యశస్వి పీటీఐకి వెల్లడించాడు. ప్రస్తుతం జైస్వాల్ వన్డేల్లో సత్తా చాటేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాడు.

సంసిద్ధతకు దేశవాళీ టోర్నీలు కీలకం

అంతర్జాతీయ మ్యాచ్లకు సిద్ధమయ్యేందుకు దేశవాళీ టోర్నీలు చాలా కీలకమని యశస్వి అభిప్రాయపడ్డాడు. దులీప్ ట్రోఫీ, బంగ్లాదేశ్ సిరీస్ల కోసం నేను నెట్స్లో చాలా శ్రమిస్తున్నాను. వ్యక్తిగత గోల్స్ కోసం కాదు.. నిలకడగా రాణించేందుకే ఇలా చేస్తున్నాను. క్రికెట్లో నిలకడగా రాణిస్తూ.. మెరుగుపడటం చాలా కీలకం. దులీప్ ట్రోఫీ, ఇరానీ ట్రోఫీ వంటి దేశవాళీ టోర్నీలు అంతర్జాతీయ మ్యాచ్ల సంసిద్ధతకు చాలా కీలకం. కీలక మ్యాచ్ల ముందు ఇలాంటి టోర్నీలు నాలో ఆత్మవిశ్వాసం నింపుతాయి. నా పరిధిలో అత్యుత్తమంగా ఆడి జట్టు విజయాలను అందించడానికి యత్నిస్తాను. దులీప్ ట్రోఫీ వంటి టోర్నీలో చాలా కొత్త విషయాలు నేర్చుకోవచ్చు. టెస్ట్ సిరీస్ల ముందు ఇలాంటివి చాలా ఉపకరిస్తాయి అని జైస్వాల్ పేర్కొన్నాడు.




తాజాగా దులీప్ ట్రోఫీలో ఇండియా బి తరఫున బరిలోకి దిగిన జైస్వాల్ కేవలం 30 పరుగులు మాత్రమే చేసి ఇండియా ఎ బౌలర్ ఖలీల్ అహ్మద్కు వికెట్ సమర్పించుకొన్నాడు. బెంగళూరు చెన్నస్వామి స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగుతోంది.

సూర్య cinema@suryaa.com
విజయవాడ
శుక్రవారం
6 సెప్టెంబర్ 2024


# సూర్య సినిమా

## 'తండేల్' నుంచి ప్లజెంట్ బ్రాండ్- న్యూ పోస్టర్



యువ సామ్రాట్ నాగ చైతన్య 2009లో జోష్‌తో సినిమాస్‌లో అడుగుపెట్టి మోస్ట్ సక్సెస్ ఫుల్ యాక్టర్‌గా ఎదిగి, స్ట్రాంగ్ ఇంపాక్ట్ ని చూపించారు. విలక్షణమైన పాత్రలలో అనేక సూపర్ హిట్‌లను అందించిన నాగ చైతన్య తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీలో 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా, నాగ చైతన్య మోస్ట్ ఎవైటెడ్ మూవీ తండేల్ మేకర్స్ బ్రాండ్ న్యూ పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్‌లో రగ్గడ్ అవతార్‌లో కనిపించిన నాగ చైతన్య తన చిరునవ్వుతో కట్టిపడేశారు. చైతు సముద్రం దగ్గర ఫిషింగ్ బోట్ మీద నిలబడి కనిపించిన ఈ పోస్టర్ అదిరిపోయింది. చందూ మొండేటి దర్శకత్వంలో అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాసు ఈ సినిమాని గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. నిజ జీవితంలో జరిగిన సంఘటనల ఆధారంగా ఈ సినిమా రూపొందుతోంది.



## నాని, శైలేష్ కొలను HIT: The 3rd Case అనౌన్స్‌మెంట్




డిఫరెంట్ జోనర్‌లలో వరుస హిట్స్‌తో దూసుకుపోతున్న నేచురల్ స్టార్ నాని 'సరిపోదా శనివారం'తో హ్యాట్రిక్ బ్లాక్‌బస్టర్స్‌ను కంప్లీట్ చేశారు. తన 32వ సినిమాతో మరో మైల్ స్టోన్ జర్నీ ప్రారంభించబోతున్నారు. నాని క్యారెక్టర్ పై స్నీక్ పీక్ అందిస్తూ, గ్రిప్పింగ్ గ్లింప్స్ ద్వారా HIT: The 3rd Case మూవీని అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీని వాల్ పోస్టర్ సినిమా,యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై ప్రశాంతి తిపిర్నేని నిర్మిస్తున్నారు.
హంటర్స్ కమాండ్ గ్లింప్స్ HIT ఆఫీసర్ మంచు పర్వతాలలో కారు నడుపుతూ, అతనిని వెంబడిస్తున్న ఇద్దరు పోలీసు ఆఫీసర్స్ తో ఇంట్రస్టింగ్ నోట్‌తో ప్రారంభమైయింది. HIT ఆఫీసర్ దేజంర్ లో ఉన్నారని ఒక అధికారి మరొకరు హెచ్చరించడంతో టెన్షన్ బిల్డ్ అయింది. అయితే తను దేజంర్ లో లేడని, తనే డేంజర్ అని పోలీస్ ఆఫీసర్ చెప్పిన తర్వాత అర్జున్ సర్కార్ గా నాని కనిపించడం టెర్రిఫిక్ గా వుంది.

## 'గజానన'లో వరలక్ష్మీ శరత్ కుమార్ విశ్వరూపం

సుదర్శన్ పరుచూరి హీరోగా మిస్టర్ సెలెబ్రిటీ అనే సినిమా రాబోతోన్న సంగతి తెలిసిందే. ఈ మూవీలో వరలక్ష్మీ శరత్ కుమార్, శ్రీ దీక్ష, నాజర్, రఘుబాబు వంటి వారు ముఖ్య పాత్రలను పోషించారు. తాజాగా మిస్టర్ సెలెబ్రిటీ నుంచి పాటను రిలీజ్ చేశారు. ఇప్పుడు ఎక్కడ చూసినా ఆ వినాయకుడి నామస్మరణే వినిపిస్తోంది. వినాయక చవితి స్పెష ల్‌గా మిస్టర్ సెలెబ్రిటీ నుంచి ఓ హుషారైన దైవ భక్తి గల పాటను రిలీజ్ చేశారు. 'గజానన' అంటూ సాగే ఈ పాటను మంగ్లీ ఆలపించారు. గణేష్ రాసిన ఈ పాటకు వినోద్ ఇచ్చిన బాణీ ఎంతో హుషారుగా అనిపించింది. ఇక ఈ వినాయక చవితి నవరాత్రుల్లో ఈ పాట మార్మోగిపోయేలా కనిపిస్తోంది.గజానన అంటూ సాగే ఈ పాటలో వరలక్ష్మీ శరత్ కుమార్ వేసిన స్టెప్పులు అందరినీ ఆకట్టుకునేలా ఉన్నాయి. చాలా రోజుల తరువాత వరలక్ష్మీ శరత్ కుమార్ ఇంత ఎనర్జీగా డ్యాన్స్ చేస్తూ కనిపించారు. ఈ వీడియో సాంగ్‌ని చూస్తుంటే నిజంగానే ఉత్సవం జరిగినట్టు అనిపిస్తోంది. తెరపై ఈ పాట కచ్చితంగా ఓ పండుగలా ఉండబోతోందనిపిస్తోంది.

## మోస్ట్ బ్యూటీఫుల్ '35-చిన్న కథ కాదు'



నివేద థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ లీడ్ రోల్స్‌లో నటించిన న్యూ ఏజ్ క్లీన్ ఎంటర్‌టైనర్."35-చిన్న కథ కాదు'. సురేష్ ప్రొడక్షన్స్, ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి నంద కిషోర్ ఈమాని రైటర్ డైరెక్టర్. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ కు చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది."35-చిన్న కథ కాదు"సెప్టెంబర్ 6న తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఈ సందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. నేచురల్ స్టార్ నాని చీఫ్ గెస్ట్ గా హాజరైన ప్రీరిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్ గా జరిగింది. నాని మాట్లాడుతూ.. ."35-చిన్న కథ కాదు' సినిమా చూశాను. నేను ఈమధ్య కాలంలో చూసిన మోస్ట్ బ్యూటీఫుల్ తెలుగు సినిమా 35-చిన్న కథ కాదు. ప్రతి అమ్మ ప్రతి నాన్న వాళ్ళ పిల్లలని తీసుకు వెళ్ళాల్సిన సినిమా. అందరికీ పర్సనల్ గా కనెక్ట్ అవుతుంది. ఇందులో ఇరకొట్టాడు. వివేక్ తన సౌండ్ ట్రాక్ తో సినిమాని నిలబెట్టేయగలడు. ఇలాంటి సినిమాలు తను ఎక్కువ చేయాలి. నంద కిషోర్ గారిలో హానెస్ట్ వుంది. అది ఈ సినిమాలో కనిపించింది. అద్భుతమైన యాక్టింగ్ రాబట్టాడు. సృజన్ సినిమా పిచ్చోడు. ఇలాంటి సినిమాలు మరో వంద సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను. ప్రతి అమ్మ నాన్న ఇది మనమే కదా అనుకుంటారు. పిల్లల్ని తీసుకొని థియేటర్స్ కి వెళ్ళండి. సెప్టెంబర్ 6న ఒక సక్సెస్ స్టోరీ చూడబోతున్నారు. అది చిన్న కథ కాదు' అన్నారు.

## 'మత్తువదలారా2'లో యాక్షన్ క్యారెక్టర్ చేశాను



బ్లాక్ బస్టర్ మత్తు వదలరాకు సీక్వెల్ గా 'మత్తువదలారా2' ప్రేక్షకులని అలరించడానికి సిద్ధమౌతోంది. శ్రీ సింహ కోడూరి లీడ్ రోల్ లో తన సైడ్ కిక్ గా సత్య నటిస్తున్న ఈ చిత్రానికి రితేష్ రానా దర్శకత్వం వహిస్తున్నారు. ఫరియా అబ్దుల్లా హీరోయిన్ గా నటిస్తోంది. ప్రతిష్టాత్మక బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై చిరంజీవి (చెర్రీ), హేమలత పెదమల్లు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. సెప్టెంబర్ 13న విడుదల కానుంది. ఈ నేపధ్యంలో హీరోయిన్ ఫరియా అబ్దుల్లా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

'మత్తువదలారా2' ప్రాజెక్ట్ లో ఎలా వచ్చారు? కథ విన్నప్పుడు ఏం అనిపించింది ?

'మత్తువదలారా2' ఒక థ్రిల్లర్. యాక్టర్స్ ట్రాజీడీ నుంచి కామెడీ జనరేట్ అవుతుంది.(నవ్వుతూ). కథ చాలా నచ్చింది. విన్న వెంటనే ఇమ్మిడియట్ గా ఓకే చేసేశా. మత్తువదలారా పార్ట్ 1 బిగ్ హిట్. సెకండ్ పార్ట్, ఫస్ట్ పార్ట్ కి డిఫరెంట్ గా వుంటుంది. శ్రీసింహ, సత్య క్యారెక్టర్స్ డెలివరీ బాయ్స్ నుంచి స్పెషల్ గా ఏజెంట్ గా కనిపిస్తారు,

ఇందులో మీ క్యారెక్టర్ ఎలా వుంటుంది ?

ఇందులో నా క్యారెక్టర్ పేరు సన్నిధి. తను కూడా ఒక స్పెషల్ ఏజెంట్. శ్రీసింహ, సత్య క్యారెక్టర్స్ పై సాఫ్ట్ కార్నర్ వుంటుంది. ఇందులో నా క్యారెక్టర్ యాక్షన్ వుంటుంది. మాచో రోల్. అది నాకు చాలా నచ్చింది. గన్స్ తో యాక్షన్ ప్లే చేయడం చాలా ఎంజాయ్ చేశా. ఈ సినిమాలో లిరిక్స్ రాయడంతో పాటు సాంగ్ పాడాను. డైరెక్టర్ రితేష్ కి ఈ ఆలోచన చెప్పినపుడు ఆయనకి చాలా నచ్చింది. అలాగే నా టీంతో సాంగ్ కొరియోగ్రఫీకూడా చేశాను.

శ్రీసింహ, సత్యలది సక్సెస్ ఫుల్ కాంబినేషన్ కదా.. ఆ కాంబోని మీరు ఎలా మ్యాచ్ చేశారు?

నేను అందరితో కలసిపోతాను. వాళ్ళ హై ఎనర్జీ పెర్ఫార్మెన్స్ కి నా క్యారెక్టర్ బ్యాలెన్స్ చేస్తుంది. ఇందులో నా క్యారెక్టర్ కాస్త స్మార్ట్ గా వుంటుంది.

డైరెక్టర్ రితేష్ రానా గురించి ?

రితేష్ రానా చాలా క్లారిటీ వున్న డైరెక్టర్. చాలా క్రియేటివ్ ఫ్రీడమ్ ఇచ్చారు. ఆయన అంత ఫ్రీడమ్ ఇవ్వబట్టే సాంగ్ కొలాబరేషన్ సాధ్యపడింది. ఆయనతో మరిన్ని సినిమాలు చేయాలని వుంది.

కల్కిలో రోల్ చేయడం ఎలా అనిపించింది?

చాలా ఎక్సయిటింగ్ ఎక్స్ పీరియన్స్ అది. డైరెక్టర్ నాగ్ అశ్విన్ కి థాంక్ యూ. ప్రభాస్ గారితో బిగ్గర్ రోల్ వుండే సినిమా చేయాలని కోరుకుంటున్నాను.

శ్రీసింహ గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?

శ్రీసింహ వెరీ ట్యాలెంటెడ్, స్వీట్. చాలా హార్డ్ వర్కింగ్ చేస్తారు. ఆయనతో మళ్ళీ కలసి పని చేయాలని వుంది.

## వరద బాధితులకు అండగా నిలుస్తాం: చిత్ర పరిశ్రమ



ఎప్పుడు ప్రకృతి విపత్తులు సంభవించినా బాధితులను ఆదుకునేందుకు చిత్ర పరిశ్రమ ఎప్పుడూ ముందుంటుంది. తాజాగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వచ్చిన వరదల వల్ల ఎంతోమంది నిరాశ్రయులయ్యారు. దీంతో బాధితులను ఆదుకోవడానికి సినీ పరిశ్రమ ముందుకొచ్చింది. చిత్ర పరిశ్రమలోని అన్ని విభాగాలు కలిసి సాయం చేసేందుకు నడుం బిగించారు. ఈ సందర్భంగా ఫిల్మ్ ఛాంబర్‌లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి సినీ పరిశ్రమ చేయబోతున్న యాక్షన్ ప్లాన్ గురించి వివరించారు. ఈ సందర్భంగా ఛాంబర్ గౌరవ కార్యదర్శి దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ.."విజయవాడ, ఖమ్మంలో వరదలు రావడం వల్ల చాలా మంది బాధ పడుతున్నారు. ఇలాంటి విపత్తులు ఎప్పుడు వచ్చినా సాయం చేసేందుకు తెలుగు చిత్ర పరిశ్రమ ఎప్పుడూ ముందుంటుంది. అలాగే ఈసారి కూడా ఎలాంటి సహాయసహకారాలు చేస్తే బాగుంటుంది అనేదానిపై చర్చించాము. ఫిల్మ్ ఛాంబర్ తరపున ఏపీకి రూ.25 లక్షలు, తెలంగాణకు రూ.25 లక్షలు, అలాగే తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ తరపున ఏపీకి 10 లక్షలు, తెలంగాణకు 10 లక్షలు, అలాగే ఫెడరేషన్ తరపున చెరో 5 లక్షలు విరాళంగా ప్రకటిస్తున్నాం. రెండు రాష్ట్రాల సీఎం రిలీఫ్ ఫండ్స్‌కు సంబంధించి అకౌంట్ నంబర్స్ అలాగే, ఛాంబర్ నుంచి ఒక అకౌంట్ నంబర్ ఇస్తున్నాం. సహాయం ఇవ్వాలనుకునేవారు ఈ అకౌంట్స్‌కు డబ్బులు పంపించవచ్చు" అని తెలిపారు.

## నా కెరీర్ లో ఏ సినిమాకి రానంత రెస్పాన్స్, లవ్ 'సరిపోదా శనివారం'కి వచ్చింది: జేక్స్ బెజాయ్



నేచురల్ స్టార్ నాని, క్రియేటివ్ డైరెక్టర్ వివేక్ ఆత్రేయ బ్లాక్ బస్టర్ మూవీ 'సరిపోదా శనివారం'. ప్రియాంక అరుల్ మోహన్ హీరోయిన్‌గా, సూర్య పవర్ ఫుల్ రోల్ నటించిన ఈ చిత్రాన్ని డివివి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, భారీ కాన్వాస్‌తో నిర్మించారు. ఆగస్ట్ 29న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం అద్భుతమైన రెస్పాన్స్‌తో బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకొని, హౌస్ ఫుల్ కలెక్షన్స్‌తో సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా సినిమాకి చార్ట్ బస్టర్ మ్యూజిక్ అందించిన సెన్సేషనల్ కంపోజర్ జేక్స్ బెజాయ్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకు న్నారు. మలయాళం, తమిళ్, హిందీ, తెలుగు భాషల్లో ఇప్పటివరకూ అర వైకి పైగా సినిమాలు చేశాను. ఏ సినిమాకి రానంత ప్రేమ, రెస్పాన్స్ ఇప్పుడు ఈ సినిమాతో వచ్చింది. కంటిన్యూగా మెసేజులు వస్తున్నానే వున్నాయి. అద్భుతంగా వుందని చెబుతున్నారు. ప్రేక్షకులని ఎంటర్ టైనర్ చేస్తే ఎంత లవ్ ఇస్తారో ఈ సినిమాతో చూశాను. ఈ సక్సెస్ చాలా ఆనందాన్ని ఇచ్చింది. దుల్కర్‌తో చేసిన 'కింగ్ ఆఫ్ కొత్త తర్వాత ఈ సినిమా కథ విన్నాను. నాని గారికి, డైరెక్టర్ వివేక్ ఆత్రేయకి ఆ సినిమా ట్రాక్స్ నచ్చాయి. వివేక్ 'సరిపోదా శనివారం' కథ చెప్పినప్పుడు చాలా కొత్తగా ఎక్సైటింగ్‌గా అనిపిం చింది. చాలా బ్యూటిఫుల్ కమర్షియల్ లైన్ ఇది. ముఖ్యంగా విలన్ క్యారెక్టర్ ఆర్క్ వండర్ఫుల్ గా ఉంది. కథ విన్నప్పుడే అరిదిపోయిందనిపించింది. వివేక్ కన్విక్షన్ నన్ను ఎక్సయిట్ చేసింది.
మొదట అనౌన్స్ మెంట్ వీడియోగా అన్ అన్ చైన్డ్ ట్రాక్ చేశాం. దానికి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. అదొక సూపర్ హీరో మూడ్ వచ్చింది. తర్వాత నాని గారు, సూర్య బర్త్ డేస్‌కి రిలీజైన స్పెషల్ ట్రాక్స్‌కి కూడా చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ థీమ్స్ ఈ సినిమా ఎలా వుంటుందో ప్రజెంట్ చేశాయి. ఇవన్నీ ఆడియన్స్‌కి ముందే రిజిస్టర్ అయ్యాయి. దీంతో నా వర్క్ ఇంకా ఈజీ అయ్యింది. గరం గరం, ఉల్లాసం, సరిమప, భగ భగ నెంబర్స్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వస్తోంది. మదర్ సెంటిమెంట్, ఫాదర్ సెంటిమెంట్, సిస్టర్ సెంటిమెంట్, విలన్ బ్రదర్స్ సెంటిమెంట్.. ఇవన్నీ చక్కగా బ్లెండ్ అయ్యాయి.

## హైడ్ న్ సిక్ ట్రైలర్ లాంచ్



సహస్ర ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్ పై నిశాంత్, ఎంఎన్‌ఓపీ సమర్పణలో.. నిర్మాత నరేంద్ర బుచ్చిరెడ్డిగారి, దర్శకుడు బసిరెడ్డి రానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం హైడ్ న్ సిక్ ట్రయిలర్ విడుదల అయింది. తిరుపతి ఎస్ఐటీ కాలేజీలో ఘనంగా హైడ్ న్ సిక్ ట్రయిలర్ లాంచ్ కార్యక్రమం జరిగింది. కాలేజీలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో చిత్రం కాస్ట్ అండ్ క్రూ, కాలేజీ యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మాత నరేంద్ర బుచ్చి రెడ్డిగారి మాట్లాడుతూ.. ఇంత మంచి అవకాశం ఇచ్చిన కాలేజీ యాజమాన్యానికి ముందుగా ధన్యవాదాలు తెలిపారు. చిత్రం అందరిని అలరించే ఓ సస్పెన్స్ అవుతుందని.. అందరూ కచ్చితంగా సెప్టెంబర్ 13న థియేటర్లో ఆదరించాలని పేర్కొన్నారు. హీరో విశ్వంత్ మాట్లాడుతూ.. హైడ్ న్ సిక్ చిత్రంతో మీ ముందుకు వస్తున్నాము అని, ఇలాంటి ఎనర్జీనే ఈ చిత్రానికి అవసరం అని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. ఎక్కడ చూసినా చిత్రం పట్ల చాలా పాజిటివ్ రెస్పాన్స్ వస్తుందని, ఆ వైబ్ తోనే సెప్టెంబర్ 13న థియేటర్లో కలుద్దామని.. ఈ సందర్భంగా దర్శకుడు బాసిరెడ్డి రానా, నిర్మాత నరేంద్ర బుచ్చిరెడ్డిగారి, అలాగే కాలేజీ మేనేజ్ మెంట్ కు కృతజ్ఞతలు తెలిపారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044